


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 168 | 12-09-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



2 లో..

# పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌లతో..

### బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ కీలక భేటీలు..

### న్యూఢిల్లీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

### ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు

### ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి

భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం వచ్చే కీలక దేశాధినేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా కీలక ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర..



### మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు

### శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి

### ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు

### బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

**శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు.**

సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు

కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు. పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా ఉంటే, ఓటర్ల జాబితాలో మాత్రం కేవలం 88 కోట్లే చూపిస్తున్నారని, అంటే దాదాపు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని వివరించారు.



### కశ్మీరీలను జైలుకు

# పంపాలను కుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..

వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

2



### ఉగ్రవాదంపై నిరంతరం

# పోరాడుతున్నాం : ప్రధాని మోదీ

అమెరికాలో 9/11 దాడులు జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఉగ్రబాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. నాటి దాడి తరువాత బాధితుల జీవితాలు శాశ్వతంగా మారిపోయాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక అమాయకులను ఉగ్రవాదం బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి భారత్ కూడా బాధిత దేశమని అన్నారు. ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని చెప్పారు. ఉగ్రవాదం కూడా కొత్త రూపాలను సంతరించుకుంటోందని ప్రధాని మోదీ తెలిపారు.



2

### ఇందిరమ్మ రాజ్యం..

# భూరాక్షసుల స్వర్ణయుగం: కేటీఆర్

కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల ఆస్తులు కాంగ్రెస్ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి.. కేంద్రం ముందుకు రావాలి



2

రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### భూములు తీసుకుని,

# రియల్ ఎస్టేట్ చేస్తే చర్యలు తప్పవు: దానం నాగేందర్



2

అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయిస్తున్న భూముల వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. స్పష్టమైన నిబంధనలు, ఆంక్షలు విధించాలని కోరారు.



### ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధినేత..

# ఇరు దేశాల మైత్రి బలపడనుందా.?

2 లో..

# సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్ ప్రారంభం

నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు

కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ

సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం

నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని రాంచందర్‌రావు చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ప్రయోజనాలను నేరుగా అందిస్తున్నామని ఆయన వివరించారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విస్తరణతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో కీలక స్థానాన్ని సాధించిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని రాంచందర్‌రావు తెలిపారు. ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. అభియాన్‌లో భాగంగా మేరే సప్నో కా భారత్, సేవా కీ కహానీ, సేవా జ్యోతి కలశ్ యాత్ర, సుశాసన్ సేవా సంవాద్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. సేవ, సుశాసనం, ప్రజా సంక్షేమం అనే స్ఫూర్తితో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యమని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌లతో..

బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ కీలక భేటీలు..

న్యూఢిల్లీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు

ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి

ఇంటర్నెట్ డెస్క్:అక్షరకలం ప్రతినిధి



భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం వచ్చే కీలక దేశాధినేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా కీలక ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ సదస్సు జరగనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. బ్రిక్స్ సదస్సుకు ముందు ఆయన ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, అణు విద్యుత్, సాంకేతికత వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో కూడా మోదీ సమావేశం కానున్నారు. ఇరాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ పరిస్థితులు, వాణిజ్యం, కనెక్టివిటీ వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించే అవకాశం ఉంది.. ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం భారత్‌కు రానున్నారు . ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశం గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా ప్రకటన చేసింది. వాస్తవాధీన రేఖ పరిస్థితి, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఇరు దేశాల సంబంధాల మెరుగుదల వంటి అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# కశ్మీరీలను జైలుకు పంపాలనుకుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..

ఇంటర్నెట్ డెస్క్:

వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. కాగా, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలను గౌరవిస్తూ పాటలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తమ కూటమి భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు సూచించారు. అయితే కాంగ్రెస్ సూచనను పక్కన పెట్టి ఫిల్మ్ ఫెస్టివల్‌లో వందేమాత్రం పూర్తి గేయాన్ని ఆలపించారు. దీనిపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. 'అధికారిక కార్యక్రమాల్లో పూర్తి 'వందేమాతరం'ను ఆలపించడం తప్పనిసరి.. ఈ అంశంపై కాంగ్రెస్‌కు అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో చట్టం ఏర్పడకుండా అడ్డుకోవాల్సింది. మా పార్టీ పూర్తి 'వందేమాతరం'ను ఎప్పుడూ అధికారికంగా స్వీకరించలేదు. భవిష్యత్తులోనూ స్వీకరించబోదు. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం, నిబంధనలను మాత్రం పాటిస్తాం. జాతీయ గేయాన్ని ఆలపించే సమయంలో గౌరవ సూచకంగా నిలబడకపోతే చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. జాతీయ గేయాన్ని అగౌరవపరిచి మేమందరం జైలుకెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటోందా' అని ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు.

# ఉగ్రవాదంపై నిరంతరం పోరాడుతున్నాం: ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్:

అమెరికాలో 9/11 దాడులు జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఉగ్రబాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. నాటి దాడి తరువాత బాధితుల జీవితాలు శాశ్వతంగా మారిపోయాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక అమాయకులను ఉగ్రవాదం బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి భారత్ కూడా బాధిత దేశమని అన్నారు. ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని చెప్పారు. ఉగ్రవాదం కూడా కొత్త రూపాలను సంతరించుకుంటోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ మాత్రం చెదరని పట్టుదలతో ఈ పోరులో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ పీడ వదిలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పారు. 2014 నాటి 9/11 స్మారకం సందర్శనకు సంబంధించి ఫొటోలను కూడా ప్రధాని ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 2001



సెప్టెంబర్ 11న అల్ ఖైదా ఉగ్రవాదులు అమెరికాపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. రెండు విమానాలతో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను కూల్చేశారు. పెంటగాన్‌పై కూడా ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడుల్లో 2,977 మంది మరణించారు. ఈ దారుణం జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో అమెరికా వ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి.

# ఇందిరమ్మ రాజ్యం.. భూరాక్షసుల స్వర్ణయుగం: కేటీఆర్

హైదరాబాద్,

కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల ఆస్తులు కాంగ్రెస్ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గాంధీల పాలనలో గజానికో గజదొంగ తయారయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి భూ దోపిడీకి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో16 లక్షల ఎకరాలు మాత్రమే 22ఎ కింద నిషేధిత జాబితాలో ఉంటే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో కోటి16 లక్షల ఎకరాలకు చేరుకున్నాయని కేటీఆర్ వెల్లడించారు. భూముల వివాదంతోనే మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్ ఫ్యూచర్ సిటీతో భూదందాకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. కొంగర్ కలాన్‌లోని 100 ఎకరాలపై కూడా సీఎం కన్నుపడిందని ఆయన దుయ్యబట్టారు. ఇవి చాలదన్నట్లు మూసీ సుందరీకరణ పేరు చెప్పి వేలకోట్ల స్కామ్‌కు సీఎం తెరలేపుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి.. కేంద్రం ముందుకు రావాలి: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల కోసం రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. డేటా సెంటర్ల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు



వెళుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్లో గూగుల్ ఇంకుబేషన్ హబ్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అక్కడకు కంపెనీలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని జిల్లాల్లో ఐటీ టవర్లను నిర్మించి వదిలేశారని చెప్పారు. అవి చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి కంపెనీలను రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. పెద్దపల్లిలో యాంకర్ పార్టనర్ కోసం వెతుకుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# భూములు తీసుకుని, రియల్ ఎస్టేట్ చేస్తే చర్యలు తప్పవు: దానం నాగేందర్

హైదరాబాద్,

అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయిస్తున్న భూముల వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని కంపెనీలకు ఇచ్చిన భూములను రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారనే అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని సూచించారు. కంపెనీలకు భూములు కేటాయించే సమయంలో స్పష్టమైన నిబంధనలు, ఆంక్షలు విధించాలని కోరారు. కేటాయించిన భూములను కంపెనీలు తమ ప్రధాన వ్యాపార కార్యకలాపాలకే వినియోగించేలా పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. మరోవైపు టెక్ మహీంద్రా వంటి దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నప్పటికీ.. నగరంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దానం నాగేందర్ అన్నారు. ఇలాంటి కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చి కేవలం కాఫీ తాగి వెళ్లిపోయే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, వాటికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. కంపెనీలను ప్రోత్సహించినప్పుడే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ అంశాలపై ఐటీ శాఖ మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని దానం నాగేందర్ కోరారు.

# ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధినేత.. ఇరు దేశాల మైత్రి బలపడనుందా.?

ఇంటర్నెట్ డెస్క్:

ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాబోతున్నారు. రేపు, ఎల్లుండి (ఆదివారం, సోమవారం) జరగబోయే బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొనబోతున్నారు. 2019లో భారత్-చైనా సరిహద్దుల్లో చోటుచేసుకున్న గల్వాన్ ఘర్షణల అనంతరం చైనా అధినేత భారత్‌కు రావడమిదే తొలిసారి. బ్రిక్స్ సదస్సులో భాగంగా ఇరు దేశాలకు సంబంధించిన ప్రత్యేక చర్చలో ప్రధాని మోదీ, జిన్‌పింగ్ పాల్గొననున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య మైత్రి బలపడనుందని, వాణిజ్య సంబంధాలు మళ్లీ మెరుగవుతాయని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మోదీ, జిన్‌పింగ్ చర్చ పలు కీలక అంశాలపై జరగనుంది. ముఖ్యంగా భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో ఘర్షణలకు ముగింపు చెప్పాలని మోదీ సూచించే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. శాంతియుత వాతావరణం ఏర్పాటు దిశగా చర్చ సాగుతుందని విశ్లేషిస్తున్నారు. నిరుడు రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులోనే మోదీ, జిన్‌పింగ్‌ల మధ్య సరిహద్దు వివాదం విషయంలో ఓ కీలక ఒప్పందం జరిగింది. అందులో భాగంగా అక్కడి సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

## వాణిజ్యంపైనే ప్రత్యేక దృష్టి

కాగా.. భారత్ ద్వైపాక్షిక వాణిజ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించింది. రెండు దేశాల మధ్య జరిగే వాణిజ్యంలో అసమానతలు ఉన్నాయని భారత్ భావిస్తోంది. చైనా నుంచి భారీగా దిగుమతులు చేసుకుంటున్న భారత్.. ఎగుమతుల విషయంలో మాత్రం వెనుకబడింది. దీంతో ఈ వాణిజ్య అసమానతలను మోదీ చర్చలో ప్రస్తావించే అవకాశాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చివర్లో ఇరు దేశాల మధ్య రికార్డు స్థాయిలో 151 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. అదే సమయంలో భారత్‌లో వాణిజ్య లోటు(వాణిజ్యంలో ఎగుమతుల కన్నా దిగుమతుల సంఖ్య ఎక్కువగా ఉండడం) కూడా రికార్డు స్థాయిలోనే నమోదైంది. గణాంకాల ప్రకారం ఇది 112 బిలియన్ డాలర్ల వరకు ఉంది. అందుకే వాణిజ్య లోటుపై ప్రధాన చర్చ నడుస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## మారుతున్న పరిస్థితులు

ఇటీవలి కాలంలో భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఏడాది క్రితమే ఇరు దేశాలకు విమాన సర్వీసులు కూడా ప్రారంభమయ్యాయి. అలాగే చైనా వ్యాపారుల కోసం వీసా ప్రక్రియను భారత్ సులభతరం చేసింది. సుమారు ఆరేళ్ల తరువాత రెండు దేశాల మధ్య సరిహద్దు ట్రేడింగ్ కూడా ప్రారంభమైంది. ఇలా కొంత కాలంగా పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయి. దీనికి ఇరు దేశాలూ పరస్పరం సహకరించుకుంటున్నాయి.




# ముదిరాజ్ హక్కుల కోసం ఛలో అసెంబ్లీ -- ముట్టడికి వెళ్లకుండా ముదిరాజుల అరెస్ట్

### అరెస్టులతో ముదిరాజుల ఉద్యమాన్ని ఆపలేరు

### జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్ 11:**

శుక్రవారం నాడు ముదిరాజులను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా చిన్నకోడూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశం, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, సర్పంచ్ లు యాట యాదగిరి, రేగుల దేవయ్య, వంకాయల చెరుకు సంతోష్, మాజీ సర్పంచ్ పెండ్యాల బాలయ్య లతో కలసి మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక అభివృద్ధి కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన "ముదిరాజ్ చలో అసెంబ్లీ--ముట్టడి" కార్యక్రమానికి వెళ్లకుండా ముదిరాజ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌లతో ముదిరాజ్‌ల హక్కుల కోసం సాగుతున్న ఉద్యమాన్ని అణచివేయలేరని ఆయన స్పష్టం చేశారు. ముదిరాజ్ సమాజానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా సామాజిక, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడిన ముదిరాజ్ సమాజానికి న్యాయం జరగాలంటే ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీజ-ాాలోకి వెంటనే చేర్చాలి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 2009లో జీఓ 15/09 ద్వార ముదిరాజులను బి.సి "డి" నుండి బి.సి "ఏ" లోకి మార్చడం జరిగింది కాని కొందరు ఓర్వలేక కోర్ట్ ద్వార ఆ జీఓ ను నిలివేస్తూ ఆర్డర్ ఇచ్చిన దాని మల్లి పునరుదరించాలని గౌ సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికి ముదిరాజుల గురించి



ఆలోచన చేయకపోవడం మమ్ములను అవమానించడమే అన్నారు ముదిరాజ్‌లను దీజ-ాా కేటగిరీలోకి వెంటనే చేర్చి రిజర్వేషన్ హక్కులు కల్పించాలి అని ఆయన డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగిన అవకాశాలు పొందేందుకు వర్గీకరణ అంశాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు.
ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ. 1,000 కోట్లుముదిరాజ్ సమాజ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ. 1,000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆ నిధులతో పేద ముదిరాజ్ కుటుంబాలకు ఉపాధి, విద్య, స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కోరారు.
చేప పిల్లల పంపిణీలో పారదర్శకతకావాలి. మత్స్యకారుల జీవనోపాధికి కీలకమైన చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో అక్రమాలు, అవినీతికి తావులేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హులైన ముదిరాజ్ మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు అందేలా పారదర్శకమైన విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి. ముదిరాజ్ సమాజానికి జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, ఇతరప్రజాప్రతినిధిత్వ అవకాశాల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అరెస్టులతో ఉద్యమాన్నిఆపలేరు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం ప్రశ్నిస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. అరెస్టులు, నిర్బంధాలు తమ ఉద్యమ స్ఫూర్తిని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కకుండా తక్షణమే అమలు చేయాలని, లేదంటే ప్రజాస్వామ్య పద్ధతుల్లో మరింత విస్తృతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ముదిరాజ్‌ల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించే వరకు ధర్మయుద్ధాన్ని కొనసాగిస్తామని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ స్పష్టం చేశారు. అరెస్టు ఐన వారిలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, యాట యాదగిరి, రేగుల దేవయ్య, వంకాయల చెరుకు సంతోష్, మాజీ సర్పంచ్ పెండ్యాల బాలయ్య, చెరుకు నారాయణ, పడిగె లింగం, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల తిరుపతి, ఉప్పరబోయిన సంతోష్, ఉప్పరబోయిన మహేష్, జంగిటి వెంకట్ తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక పిల్లలపై కలెక్టర్ దృష్టి :

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్, 11)**

నారాయణపేట, జిల్లాలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అందాల్సిన పెన్షన్, యూడీఐడీ (జూ డి ఐ డి) ధ్రువపత్రాలు, విద్యా సేవలు సమయానికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్ఆర్ గార్డెన్స్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలకు రావాల్సిన పెన్షన్ అందుతోందా? వారు పాఠశాలలకు



అనుసంధానమై ఉన్నారా? ఐఆర్‌పీలు ( ఐఆర్పిఎస్) ఇళ్లకు వెళ్లి సేవలు అందిస్తున్నారా? అనే అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పెన్షన్ అందని వారికి ధ్రువపత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం, యూడీఐడీ క్యాంపులకు పిల్లలను తీసుకెళ్లేందుకు ఒకటి లేదా రెండు రోజులు ప్రణాళిక రూపొందించి, ఇంకా ధ్రువపత్రాలు పొందని పిల్లలను గుర్తించి, క్యాంపులకు తీసుకెళ్లి ప్రక్రియ పూర్తి చేయించాలన్నారు. పార్క్‌కు తీసుకెళ్లారని, ఆసక్తి ఉన్న మరికొంతమంది పిల్లలకు మరోసారి సందర్శన ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు వారాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రణాళిక చేయాలన్నారు. సెప్టెంబర్ 15న అలంకో సంస్థ సహకారంతో జిల్లా స్థాయిలో ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తున్నామని, అధికారులు, ఐఆర్‌పీలు, తల్లిదండ్రులు, పిల్లలు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రత్యేక పిల్లలను పెంచడం గొప్ప బాధ్యత అని, వారిలో దాగిన ప్రతిభను గుర్తించి, ప్రోత్సహిస్తే మంచి విజయాలు సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో డిఈవో గోవిందరాజు, ఎంఈఓ, డిపిఆర్ఓ రషీద్, డాక్టర్ జగదీష్ (అపోలో చిల్డ్రన్ స్పెషలిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిఘా నీడలో సీపూర్ గ్రామం: - మరికల్ సీఐ భగవంత్ రెడ్డి

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,11)**

నర్వ మండలం సీపూర్ గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, నర్వ ఎస్ఐ పబ్బతి రమేష్, సీపూర్ గ్రామ పోలీస్ అధికారి



హెడ్ కానిస్టేబుల్-244 పి. నరసింహులు, గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా ఉండటం వల్ల నేరాలను అరికట్టడంతో పాటు, ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించి దర్యాప్తు చేపట్టేందుకు సీసీ కెమెరాల ఫుటేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ భద్రతా నిబంధనలు పాటించాలని, గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, గ్రామ పెద్దలు కుర్మారెడ్డి, కురుమూర్తి గౌడ్, రాములు గౌడ్, ఖాజా ఖాన్, సుదర్శన్ రెడ్డి, కురుమూర్తి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీలను ముందస్తు అరెస్టు చేసిన కొల్చారం పోలీసులు....

**కొల్చారం,సెప్టెంబర్ 11( అక్షర కలం )**

ముదిరాజ్ లను బీసీ డీ నుండి , బీసీఏలోకి మార్చాలని రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులందరూ అసెంబ్లీ ముట్టడిని చేస్తున్న సందర్భంలో మండల కేంద్రమైన కొల్చారంలో శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ముదిరాజ్ నాయకుల ను ముందస్తు అరెస్టు చేశారు. ఇలాంటి ముందస్తు అరెస్టులు చేయడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని, రాష్ట్రంలోని ముద్దిరాజులందరికీ సరియైన న్యాయం జరిగేంత వరకు తమ వంతు పోరాటాన్ని సాగిస్తామని శాంతియుతంగా జరిగే ఈ కార్యక్రమాన్ని పోలీసు యంత్రాంగం చేత అనగదొక్కే విధంగా సరియైన పద్ధతి కాదని, కొల్చారం మండల ముదిరాజ్ సంగం యువత అధ్యక్షుడు రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రమేష్, మహేష్, పుల్లబోయిన దుర్గేష్, సారా సుదర్శన్, చింతల యాదగిరి, ఉషయ్య, ఉసికె సుధాకర్ నర్సింలు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు .




# ఖరీఫ్ ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి -- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి

**రంగారెడ్డి: అక్షర కలం**

రాబోయే ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 1వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని



సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, ఇతర సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, కనీస మద్దతు ధర (ఎం ఎ స్ పి ), ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం గుర్తించిన సన్న రకం ధాన్యం వివరాలను పోర్టల్‌లో ఖచ్చితంగా నమోదు చేసి, సంబంధిత కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఎటువంటి జాప్యం లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. డి ఆర్ డి ఓ , సహకార శాఖలు సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.
ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన 16 మౌలిక సదుపాయాల ప్రమాణాలు తప్పనిసరిగా అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో ముందస్తు సమన్వయం చేసుకొని, ప్రారంభంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.
ధాన్యం కొనుగోలు అనంతరం రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన హమాలీలు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిబంధనలు, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్ తదితర అంశాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లయ్ స్వప్న, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మహమ్మద్ రియజుద్దీన్, డి.సి.సి.ఓ సుధాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా గజిట్ ఎక్స్‌ట్రార్డినరీ పబ్లిష్డ్ అథారిటీ

No.G2/807/2026
Gaz.No.158/2026

Date: 08.09.2026

**భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము**

**ఫారం. VII Declaration రూఢీ ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **కల్వకుర్తి** మండలంలోని **పంజుగుల** గ్రామము వద్ద మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం **డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 64** (M.JR-2/Minor-4) **నిర్మాణ నిమిత్తము** పంజుగుల గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. **0.29** గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం **డిస్ట్రిబ్యూటరి కెనాల్ 64** (M.JR-2/Minor-4) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి** నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎలు **0.29** గు|| భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 64** (M.JR-2/Minor-4)) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

**గ్రామము: పంజగుల** **మండలం: కల్వకుర్తి** **జిల్లా: నాగర్ కర్నూల్**

| క్ర.స. | సర్వే నెం/ ఎస్.డి నెం. | పట్టా/ ఇనాం మొ|| | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణము | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 1 | 486 | పట్టా | మెట్ట | 0.29 | బుర్రి రాంరెడ్డి తండ్రి జంగారెడ్డి (0.14) బుర్రి శేఖర్ రెడ్డి తండ్రి జంగారెడ్డి (0.15) మేరెడ్డి రజిత భర్త వెంకట్ రెడ్డి సూర్య చిన్న జంగయ్య తండ్రి బాలయ్య మేరెడ్డి రాంరెడ్డి తండ్రి బక్కయ్య మేరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి బక్కారెడ్డి సురభి కమలాకర్ రావు తండ్రి వెంకట్రావు | 485 | VB | 485 | 487 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 0.29 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15(1) అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించి నటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడనైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరుసూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

Sd/- **స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే),** యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

Sd/- **అదనపు కలెక్టరు** నాగర్‌కర్నూల్

Sd/- **జిల్లా కలెక్టర్,** నాగర్‌కర్నూల్

DIPR RO:856/LA/PP-Publication/2026-27

# పట్టణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ జిల్లా స్థాయి పురస్కారం

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సారా తస్నీమ్

**మందమర్రి, సెప్టెంబర్ 11 అక్షర కలం:**

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయం (ఐడిఓసి)లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పట్టణానికి చెందిన పిఎం శ్రీ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలకు



అరుదైన గౌరవం దక్కింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఎస్ఎస్సి మార్చి-2026 పరీక్షల్లో అత్యుత్తమ, అసాధారణ ఫలితాలు సాధించినందుకు గాను పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ కు జిల్లా స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును ప్రదానం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య ల చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, నిరంతర పర్యవేక్షణతో పాఠశాల అత్యుత్తమ ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసింది. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, క్రమం తప్పకుండా నిర్వహించిన ప్రాక్టీస్ టెస్టులు, తల్లిదండ్రులతో సమన్వయం ఈ విజయానికి కారణమని విద్యాశాఖ అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ఈ అవార్డు తన ఒక్కరిది కాదని, తమ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అహర్నిశలు కష్టపడిన తమ ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు అని తెలిపారు. ఈ విజయాన్ని వారందరికీ అంకితం చేస్తున్నానన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా స్థాయి అవార్డు సాధించిన ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రజలు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలు ఉద్యోగులకు మంచి ఉపశమనం

**మందమర్రి, సెప్టెంబర్ 11 అక్షర కలం:**

నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులకు క్రీడలు మంచి ఉపశమనాన్ని ఇస్తాయని ఏరియాలోని కేకే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో 62వ వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన హాకీ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన



ఆటలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు ఏరియా స్థాయిలోనే కాకుండా కంపెనీ స్థాయి కోలిండియా స్థాయి పోటీల్లో సైతం పాల్గొని, సింగరేణి ఖ్యాతిని నలుదిశలా చాటాలని పిలుపునిచ్చారు. నిర్వహించిన హాకీ క్రీడా పోటీల్లో ఏరియాలోని కేకే 5 గ్రూప్ జట్టు విజేతగా, కాసీపేట 2 గ్రూప్ జట్టు రన్నర్స్ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి, ఏరియా సీనియర్ పిఓ ఎం కార్తీక్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ దాగం మల్లేష్, క్రీడల సమన్వయకర్త శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రైవేటీకరణకే మొగ్గు?

ఇస్రో అంటే నేటి ప్రపంచంలో తెలియని వారుండరు. ఇస్రో అంతరిక్షయానంలో కీలక అడుగులు వేస్తూ భారతదేశ అమ్ములపొదిలో తనదైన స్థానంతో ముందుకు దూసుకుపోతోంది. ఇప్పటికే ఎన్నో పరిశోధనలతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంది. అలాంటి ఇస్రో నేడు ప్రైవేటుపరం కాబోతోందని పుకార్లు చికార్లై చెక్కర్లు కొడుతోంది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రైవేటీకరణ అడ్డూఅదుపు అనేది లేకుండా సాగిపోతున్నది. అనేక ప్రభుత్వరంగ కంపెనీలను ఒక్కొక్కటిగా అస్మదీయులైన కార్పొరేట్లకు కట్టబెడుతుండటం తెలిసిందే. ముఖ్యంగా రేవులు, విమానాశ్రయాల ప్రైవేటీకరణ ఈ ధోరణికి అద్దం పడుతున్నది. తాజాగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేట్ బాట పట్టిస్తున్నారనే వివాదం ముసురుకుంటున్నది. ప్రభుత్వం ఇస్రోను ప్రైవేటీకరించడం లేదని అంటున్నప్పటికీ, జరుగుతున్న పరిణామాలు మరోరకం సంకేతాలు వెలువరిస్తున్నాయి. రాకెట్ల తయారీ, ఉపగ్రహాల నిర్మాణం, లాంచ్ సేవలు వంటి కీలక రంగాలను క్రమంగా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే యత్నాలు జరుగుతున్న మాట వాస్తవం. ఒకప్పుడు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంతరిక్ష రంగంలో కార్పొరేట్ పెట్టుబడులకు ద్వారాలు తెరుచుకుంటున్నాయిజరుగుతున్న పరిమాణాలపై ఇస్రో సిబ్బందిలో అసమ్మతి రాజుకుంటున్నది. తమ ప్రాముఖ్యం తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. అనుభవజ్ఞులైన శాస్త్రవేత్త లు ప్రైవేట్ రంగానికి వెళ్లిపోతున్నారనే వార్తలు కూడా జోరుగా వినవస్తున్నాయి. అందుకు ఉద్యోగులు ఎంచుకుంటున్న స్వచ్ఛంద ఉద్యోగ విరమణపై సంస్థ ఆంక్షలు విధించాల్సి రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నది. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం తప్పు కాదు. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యం పెరుగుతున్నది.

కానీ అక్కడ ప్రభుత్వ సంస్థలు తమ కేంద్రీయ పాత్రను కోల్పోవడం లేదు. ఉదాహరణకు, అమెరికాలో నాసా ప్రైవేట్ కంపెనీలతో పనిచేస్తున్నప్పటికీ, దిశానిర్దేశం, నియంత్రణ, పరిశోధనలో కీలక స్థానాన్ని నిలుపుకొంటున్నది. కానీ భారతదేశంలో మాత్రం పరిస్థితి భిన్నంగా మారుతున్నదనే వాదన వినిపిస్తున్నది. ఇస్రోను బలహీనపరుస్తూ, కార్పొరేట్ సంస్థలను ముందుకు తెస్తున్నారనే విమర్శలు జోరందుకుంటున్నాయి. ఇస్రోలో ప్రైవేటీకరణ దిశగా జరుగుతున్న చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా అల్టిమేటమ్ ఇచ్చాయి. ఇస్రో స్వరూప, స్వభావాలను దెబ్బతీసే విధంగా కీలక కార్యకలాపాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తే తాము మౌనంగా ఉండబోమని తాఖీదు జారీ చేశాయి. పరిశోధన స్వాతంత్ర్యం, ఉద్యోగ భద్రత, సంస్థ భవిష్యత్తుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం తక్షణమే తన విధానాలపై పునరాలోచన జరుపాలని కోరుతున్నాయి. లేకపోతే ఆందోళనలకు దిగడమే కాకుండా, దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తల స్థాయిలో నిరసనలు ఉధృతం చేసే అవకాశమున్నదని తెలిపాయి. ఇది కేవలం ఉద్యోగుల అసంతృప్తి కాదు, ఇస్రో భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనకు ప్రతిబింబం. ఇన్–స్పేస్, ఎన్ఎస్ఐఎల్ వంటి కొత్త సంస్థలు కూడా ఈ చర్చలోకి వస్తున్నాయి. ఆదానీ, అంబానీ వంటి దేశంలోని అగ్ర కార్పొరేట్ సమూహాలు అంతరిక్ష రంగంలోకి అడుగుపెట్టడం మరో కీలక చర్చకు దారితీస్తున్నది. ప్రభుత్వ విధానాల మార్పులతో స్పేస్ రంగం ప్రైవేట్ పెట్టుబడులకు ద్వారాలు తెరుచుకోవడంతో, ఈ భారీ కంపెనీలు రాకెట్ తయారీ, ఉపగ్రహ సేవలు, స్పేస్ టెక్నాలజీ వ్యాపారాల్లో అవకాశాలను అన్వేషిస్తున్నాయి. ఒకవైపు ఇది పెట్టుబడులు, సాంకేతిక అభివృద్ధికి దోహదపడుతుందనే వాదన ఉన్నప్పటికీ, మరోవైపు ఇస్రో వంటి ప్రభుత్వరంగ సంస్థల సామర్థ్యాన్ని ఉపయోగించుకొని



కార్పొరేట్లు అదే రంగంపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత లేకపోవడం, స్పష్టమైన హద్దులు లేకపోవడం వల్ల సందేహాలు మరింత బలపడుతున్నాయి. ప్రైవేట్‌రంగ భాగస్వామ్యంతో అంతరిక్ష రంగం విస్తరిస్తుందని, పెట్టుబడులు వస్తాయని తద్వారా ఉద్యోగాలు పెరుగుతాయనేది ప్రభుత్వ వాదన. ఇది కొంతవరకు నిజమే కావచ్చు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాల్సిందే. అయితే అందుకు ఇస్రోను బలిపెట్టకుండా చూడాలి. పరిశోధన, ఆవిష్కరణ, వ్యూహాత్మక నియంత్రణ.. ఇవన్నీ ఇస్రో చేతుల్లోనే ఉండాలి. కార్పొరేట్ సంస్థలు సహాయక భాగస్వాములుగా మాత్రమే ఉండాలి. ఏదేమైనా ఇస్రోను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఒకవేళ ప్రైవేటు దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తే అలాంటి ఆలోచనలు విరమించుకోవాలి. ప్రైవేటు దిశగా ప్రయత్నాలు చేస్తే దేశ అడ్డుకొని ప్రైవేటు పరంగా కాకుండా చూడాల్సిన బాధ్యత దేశ్ ప్రజలపై ఎంతైనా ఉంది.

# విద్యార్థులకు సేవా'హస్తం'!

### ఉచితంగా పాఠశాల బ్యాగులు.. పాదరక్షలు.. కూర్చునేందుకు మ్యాట్లు

### సర్పంచ్ చొరవతో సేవా సంస్థల ఆధ్వర్యంలో పంపిణీ

గండీడ్, సెప్టెంబర్ 11. అక్షర కలం ;

చదువుకునే విద్యార్థులకు అండగా నిలిచేందుకు కొంరెడ్డిపల్లి గ్రామంలో సేవా సంస్థలు ముందుకొచ్చాయి. గండీడ్ మండలం కొంరెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా పాఠశాల బ్యాగులు, పాదరక్షలు, కూర్చునేందుకు మ్యాట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దొంగల సుజాత--ఆంజనేయులు చొరవతో ఆశ్రా ఫౌండేషన్, మహబూబ్‌నగర్ జిల్లా గ్రీన్ సోల్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.



విద్యార్థులకు అవసరమైన పాఠశాల సామగ్రిని ఉచితంగా అందించడంతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. విద్యార్థులు సౌకర్యవంతంగా పాఠశాలకు హాజరై చదువుపై దృష్టి సారించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్ దొంగల సుజాత--ఆంజనేయులు, ఆశ్రా ఫౌండేషన్, గ్రీన్ సోల్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులను గ్రామస్థులు అభినందించారు.

#### గ్రామస్థుల కృతజ్ఞతలు

విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పాదరక్షలు, మ్యాట్లు అందించిన సేవా సంస్థల సభ్యులకు కొంరెడ్డిపల్లి గ్రామస్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల సుజాత--ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ జంగళ్ల భీమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జంగళ్ల వెంకట్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ శాఖ వెంకటయ్య, ఎస్. శ్రీనివాస్, గిరిముది బాబు, తొమ్మిదో వార్డు సభ్యురాలు బి. చంద్రమ్మ, ఆమె భర్త కుర్మయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశ్రా ఫౌండేషన్, గ్రీన్ సోల్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి

### నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 11. అక్షర కలం:

ఈ నెల 14న సోమవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్‌శాఖ అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. గణపతి మండపాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్‌శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.




మండప నిర్వాహకులు పోలీస్‌శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తుదారుడి వివరాలు, విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, సంబంధిత పోలీస్‌స్టేషన్, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, నిమజ్జనానికి వినియోగించే వాహనం తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామాలను కూడా పూర్తిగా నమోదు చేయాలని తెలిపారు.

భద్రతా చర్యలు తప్పనిసరి

వినాయక విగ్రహాల రాకపోకలు, తరలింపు సమయంలో నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. విద్యుత్ తీగలు, రహదారులు, ఇతర వాహనాలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను తరలించాలన్నారు. వాహనాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, అధిక వేగంతో ప్రయాణించకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు.

మండపాల వద్ద విద్యుత్ వైరింగ్, జనరేటర్లు, టెంట్లు తదితర ఏర్పాట్ల విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం

పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ కోరారు. నవరాత్రుల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా పోలీస్‌శాఖ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆమె సూచించారు.

ఆన్‌లైన్‌లో వివరాల నమోదు సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా పోలీస్‌యంత్రాంగం అందుబాటులో ఉంటుందని, వెంటనే 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు.

# వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి.. ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

### వినాయక చవితి ఉత్సవాలపై ప్రత్యేక నిఘా.. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 11. అక్షర కలం:

మహబూబ్‌నగర్ పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆమె.. స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం పెంచాలని ఆదేశించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా




ఉంచడంతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి క్రమబద్ధంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రధాన వాణిజ్య ప్రాంతాలు, మార్కెట్లు, రద్దీగా ఉండే రహదారులు ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. నో–పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాల నిలుపుదలను నియంత్రించాలని, పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని తెలిపారు.

వినాయక చవితి ఉత్సవాలపై అప్రమత్తత

వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వన్‌టౌన్ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని, నిర్వాహకులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వినాయక మండపాలు, ఊరేగింపులు, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ, శబ్ద పరిమితులు, రహదారుల ఆక్రమణ వంటి అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సున్నితమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, రాత్రి వేళల్లో గస్తీని పెంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని పోలీసు సిబ్బందికి స్పష్టం చేశారు.

ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలని ఎస్పీ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659360 లేదా ఎమర్జెన్సీ నంబర్ 112కు సమాచారం అందించాలని సూచించారు.

ఈ తనిఖీలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్యతో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాటంతోనే నిజాం పాలన అంతం

### –పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

### –సాయుధ పోరాట వారోత్సవాల్లో సిపిఐ నేత బాగం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : కమ్యూనిస్టుల పోరాటాలతోనే నిజాం రక్కసి పాలన అంతమైందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున ఇప్పటికీ నిజాం రాజ్యం కొనసాగుతూనే ఉండేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే సువర్ణక్షరాలతో లిఖించదగిన ఈ మహత్తర పోరాటంలో నాలుగువేల మంది –అమరులయ్యారని అనేక గ్రామాలు విముక్తి చేయబడ్డాయని, దొరలు, జమీందార్ల పాలన అంతమైందని ఆయన తెలిపారు. –తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను శుక్రవారం ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహం వద్ద ప్రారంభించారు. పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పూలమాల వేయగా పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ సాయుధ పోరాటం ఒక చారిత్రిక ఘట్టమన్నారు. తెలంగాణలో మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలన నిర్బంధాలు, వేధింపులు మధ్య సాగేదని ఎవరికి స్వేచ్ఛ లేదని నిజాం సైన్యాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దొరలు, భూస్వాములు




ప్రజల చేత వెట్టి చాకిరి చేయించుకునే వారని భూమి మొత్తం వారి చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 11 సెప్టెంబర్ 1947న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం –మోహినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. సాయుధ పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని మూడువేల గ్రామాలు భూస్వాముల చెర నుండి విముక్తి చేయబడ్డాయన్నారు. సాయుధ పోరాటం ద్వారా తెలంగాణలో భూమి పేదల పరంమైందని హేమంతరావు తెలిపారు. సాయుధ పోరాటం కేవలం నిజాం అంతానికి కాకుండా తెలంగాణలో ఒక –నూతన సంస్కృతి, సాంప్రదాయానికి తెర లేపిందని ప్రజలు స్వేచ్ఛావాయువులను పీల్చారన్నారు. భూమి, భుక్తి, విముక్తి నినాదంగా సాగిన ఈ సాయుధ పోరాటంలో అనేక మంది అమరులయ్యారని వారి త్యాగాలు అజరామరమన్నారు. ఇప్పుడు –దేశంలో అప్రకటిత నిర్బంధం కొనసాగుతుందని ప్రశ్నించే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని హేమంతరావు –ఆరోపించారు. పేరుకు ప్రజాస్వామ్యం అమలులో ఉన్న నిర్ణయాలు అప్రజాస్వామికంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు.




ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నిస్తే దిమాగి నక్సల్స్ గా ముద్ర వేసి నిర్బంధించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక పక్క మతతత్వం పెరుగుతుండగా మరో పక్క ఆర్థిక అంతరాలు పెరిగి ఈ దేశంలో సంపద పోగుపడుతుందన్నారు. సమాజ రక్షణకు బడుగు, –బలహీన వర్గాలకు అండగా పోరాటాలు సాగించేందుకు సాయుధ పోరాట చరిత్ర దోహదపడాలన్నారు. అనాటి అమరుల "త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు. పాలకుల ప్రజా వ్యతిరేక –విధానాలపై సమరశీల పోరాటాలకు సాయుధ పోరాట వారోత్సవాలు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర –సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహలక్ష్మి, తోట రామాంజనేయులు, కూచిపూడి రవి, ఏనుగు గాంధీ, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, –వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట





# భారత్, ఆఫ్ఘనిస్తాన్ సిరీస్ కు వైభవ్



భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. శ్రేయస్ అయ్యర్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా.. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్ లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. టీమిండియాలో పలు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సంజూ శాంసన్, జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా.. జింబాబ్వే పర్యటనలో ఉన్న రింకూ సింగ్‌ను ఈ మ్యాచ్‌ల నుంచి తొలగించారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించగా.. జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డిల సెలెక్షన్ వారి ఫిట్‌నెస్ ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఇబ్రహీం జద్రాన్ నాయకత్వం వహిస్తున్నారు. ఇండియాలో ఈ టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ లో ప్రత్యక్షప్రసారం కానుంది. అలాగే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూడాలనుకునే అభిమానులు ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ను వీక్షించవచ్చు. ఈ మూడు మ్యాచ్‌లు సాయంత్రం 7:00 గంటలకు ప్రారంభమవుతాయి. భారత క్రికెట్ అభిమానులు ఈ సిరీస్‌లో ఉత్కంఠభరితమైన పోటీలను ఆశించవచ్చు. వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు .

టీమిండియా జట్టు : శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డిలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా .

ఆఫ్ఘనిస్థాన్ జట్టు: ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), నూర్ రెహ్మాన్ (వికెట్ కీపర్), సెడిఖుల్లా అటల్, దర్విష్ రసూలీ, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, గుల్బాదిన్ నాయబ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నంగియలై ఖరోటి, నూర్ అహ్మద్, ముజీబుర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫరూకీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, నవీన్–ఉల్–హక్

భారత్– ఆఫ్ఘనిస్తాన్ టీ20 సిరీస్ పూర్తి షెడ్యూల్ మొదటి టీ20 – సెప్టెంబర్ 13, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) రెండో టీ20 – సెప్టెంబర్ 15, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) మూడో టీ20ఐ – సెప్టెంబర్ 17, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ)

## బెంగళూరుకు హార్దిక్ పాండ్యా!?

భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను తన శాశ్వత శిక్షణా కేంద్రంగా మార్చుకుంటూ బెంగళూరుకు తరలివెళ్లాడు. దీంతో బీసీసీఐ అత్యాధునిక శిక్షణా కేంద్రాన్ని శాశ్వత ప్రాక్టీస్ బేస్‌గా ఎంచుకున్న మొదటి భారత క్రికెటర్‌గా హార్దిక్ నిలవనున్నాడు. సాంప్రదాయకంగా భారత కేంద్ర ఒప్పంద ఆటగాళ్లు ప్రధానంగా గాయాల పునరావాసం, ఫిట్‌నెస్ మూల్యాంకనాలు లేదా జాతీయ జట్టు శిబిరాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శిస్తారు. పాండ్యా నిర్ణయం ఆ పద్ధతికి ఒక ముఖ్యమైన విచలనాన్ని సూచిస్తుంది. ఈ ఆల్‌రౌండర్ అంతర్జాతీయ, ఐపీఎల్ లేదా దేశీయ విధుల్లో లేనప్పుడల్లా అక్కడ శిక్షణ తీసుకోవాలని యోచిస్తున్నాడు. పాండ్యా స్వస్థలం గుజరాత్‌లోని బరోడా అయినప్పటికీ, అతను గత దశాబ్దంలో ఎక్కువ భాగం ముంబైలోనే గడిపాడు. అక్కడ అతను ప్రధానంగా ఘన్సోలిలోని ముంబై ఇండియన్స్ హై–పెర్ఫార్మెన్స్ ఫెసిలిటీలో శిక్షణ పొందాడు. 32 ఏళ్ల అతను ప్రస్తుతం క్వాడ్రిసెప్స్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. గాయం కారణంగా అతను యూకేలో జరుగుతున్న భారత వైట్–బాల్ పర్యటనకు దూరమయ్యాడు. 6 నెలలుగా తన పునరావాసం, శిక్షణా కార్యక్రమంలో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గణనీయమైన సమయాన్ని గడిపాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA




## మారేమ్మకు ఏ సర్టిఫికెట్ జారీ!

మాస్ మహారాజ రవితేజ ఇటీవల 'ఇరుముడి' మూవీతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. డివోషనల్ ప్లస్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కిన ఇరుముడి మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు రవితేజ తమ్ముడి కొడుకు మాధవ్ హీరోగా పరిచయం అవుతూ చేస్తున్న చిత్రం మారెమ్మ. ఈ మూవీ కూడా డివోషనల్ ప్లస్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో తెరకెక్కింది. ఇటీవల విడుదలైన ట్రైలర్ చిత్రంపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 10వ తేదీన గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహించారు. అలాగే మోక్ష ఆర్ట్స్ పతాకంపై మయూర్ రెడ్డి బండారు నిర్మించారు. మారెమ్మ చిత్రంలో మాధవ్ సరసన హీరోయిన్ గా తమిళ బ్యూటీ దీపా బాలు నటించింది. వీరితో పాటు ఈ మూవీలో వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపాలక్ష్మి, దయానంద్ రెడ్డి వంటి వారు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక మారెమ్మ చిత్రం ఇటీవల సెన్సార్ కార్యక్రమాల్ని పూర్తి చేసుకుంది. ఈ చిత్రం రన్ టైమ్ 2 గంటల 15 నిమిషాలు అంటే.. 135 నిమిషాలుగా ఉంది. తక్కువ రన్ టైమ్ కావడంతో సినిమా చాలా గ్రిప్పింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. అనవసరమైన వాటికి పోకుండా స్ట్రెయిట్ గా పాయింట్ చెప్పే ప్రయత్నం చిత్ర యూనిట్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీకి సెన్సార్ బృందం ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అంటే 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఈ సినిమా చూసేందుకు అర్హులని అర్థం.

## భన్సాలీతో కలిసి పనిచేయబో తున్నారా?

బాలీవుడ్ నటి కరీనా కపూర్ మరియు ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ మధ్య 25 సంవత్సరాల తర్వాత ఒక కొత్త ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయా? ఇటీవల కరీనా భన్సాలీ కార్యాలయానికి వెళ్లినప్పుడు ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇది నిజమైతే, కరీనా మరియు భన్సాలీ మధ్య 25 సంవత్సరాల తర్వాత జరిగే మొదటి సహకారం అవుతుంది, ఎందుకంటే వారు 'దేవదాస్' సినిమా సమయంలో ఒక గొడవకు గురయ్యారు. సెప్టెంబర్ 8న కరీనా భన్సాలీ కార్యాలయానికి వెళ్లినప్పుడు పాస్టెల్ బ్లూ సూట్ ధరించి కనిపించింది. ఆమె పాపారాజ్జీకి ఫోటోలకు నిలబడలేదు. సంజయ్ లీలా భన్సాలీ తన తదుపరి చిత్రంలో మహిళా నాయకత్వ పాత్ర కోసం కరీనాను సంప్రదించినట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమె తమిళ నటుడు ధనుష్‌తో కలిసి నటించనుంది, అయితే అన్ని విషయాలు బాగా జరిగితేనే. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు ఆమెకు ముఖ్యమైన పాత్ర ఉండబోతుంది. కరీనా ఈ చిత్రానికి ఆసక్తి చూపించినప్పటికీ, ఆమె ఇంకా సంతకం చేయలేదు. ఆమె తేదీలు, ఫీజులు మరియు ఇతర వివరాల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం ఒక పౌరాణిక సాహస కథగా ఉంటుందని సమాచారం, ఇది అటవీ ప్రాంతంలో జరుగుతుంది. కథ అధికారికంగా వెల్లడించబడలేదు, కానీ ఈ చిత్రంలో ఒక ఏనుగు ముఖ్యమైన పాత్ర పోషించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. భన్సాలీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు, కాగా పి.ఎస్. మిత్రన్ దీనిని దర్శకత్వం వహించనున్నారు. ప్రాజెక్ట్ ప్రస్తుతం రచనలో ఉంది, ప్రీ–ప్రొడక్షన్ ఈ సంవత్సరం చివర్లో ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. షూటింగ్ 2027 జనవరిలో ప్రారంభమవుతుందని సమాచారం. కరీనా ఈ ప్రాజెక్ట్‌కు సంతకం చేస్తే, ఇది ఆమె మరియు భన్సాలీ మధ్య ఉన్న బాలీవుడ్‌లోని అత్యంత చర్చించబడిన వృత్తి గొడవను ముగించగలదు. కరీనా కపూర్ మరియు సంజయ్ లీలా భన్సాలీ మధ్య గొడవ 2000ల ప్రారంభంలో ప్రారంభమైంది, ఆ సమయంలో కరీనా 'దేవదాస్' చిత్రంలో పారో పాత్ర కోసం పరిశీలనలో ఉన్నది. కరీనా ఈ పాత్ర కోసం స్క్రీన్ టెస్ట్ చేసింది మరియు సంతకం చేసిన మొత్తాన్ని కూడా పొందింది. అయితే, ఈ పాత్ర చివరకు ఐశ్వర్య రాయ్ బచ్చన్‌కు వెళ్లింది, ఆమె 2002లో షారుక్ ఖాన్‌తో కలిసి నటించింది. కరీనా ఈ సంఘటనపై ఎంత బాధపడిందో గురించి మాట్లాడింది. ఒక పాత ఫిల్మ్‌ఫేర్ ఇంటర్వ్యూలో, ఆమె భన్సాలీతో పని చేయనని చెప్పింది. "నేను ఎప్పుడూ చేయను. ఆయన నాకు చేసినది తప్పు. ఆయన నాకు 'దేవదాస్' కోసం స్క్రీన్ టెస్ట్ ఇచ్చారు, సంతకం చేసిన మొత్తాన్ని ఇచ్చారు, తరువాత మరొకరిని తీసుకున్నారు. అది తప్పు, ఇది నాకు బాధ కలిగించింది, ఎందుకంటే నేను నా కెరీర్ ప్రారంభంలో ఉన్నాను. అది సరే, ఎందుకంటే ఆయన నన్ను విడిచిపెట్టిన రోజు నేను 'యాదెయిన్'కి సంతకం చేశాను. సంజయ్ నన్ను బాధపెట్టాడు. నేను పని లేకపోయినా, ఆయనతో పని చేయను" అని కరీనా చెప్పింది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# గుక్కెడు నీటికి గిరిజనుల విలవిల !

--దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటి తిప్పలు

-- నీటి కోసం కిలోమీటర్ల ప్రయాణం

--నేరేడుగొమ్మ మండలంలోని 4 గిరిజన తండాల్లో తీవ్ర నీటి ఎద్దడి

--పెండ్లిపాకల ప్రాజెక్టు కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

-- ఎమ్మెల్యే, అధికారులకు తండావాసుల విజ్ఞప్తి

అక్షరకలం దేవరకొండ





నేరేడుగొమ్మ మండలం పందిరిగుండు తండా పరిధిలోని నాలుగు గిరిజన తండాల్లో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. దాదాపు 3,000 మంది జనాభా కలిగిన ఈ ప్రాంతంలో నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వాగులు, బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో తండావాసులు కిలోమీటర్ల కొద్దీ నడిచి పొలం గట్ల వెంబడి ప్రాణాలను పణంగా పెట్టి బిందెలతో నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ఎండిపోయిన మొండికత్వ వాగు...**

ఒకప్పుడు నీటితో కళకళలాడిన మొండికత్వ వాగు ఇప్పుడు వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయి ఎడారిని తలపిస్తోంది. దీంతో వాగులో ఉన్న ఊటబావి (మెట్ల బావి) కూడా పూర్తిగా అడుగంటిపోయింది. ఓవర్ హెడ్ ట్యాంకులు, మోటార్లు ఉన్నప్పటికీ ఊటబావిలో నీరు లేకపోవడంతో గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. కొత్తగా వేసిన బోర్లు కూడా పడకపోవడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.

**-పెండ్లిపాకల ప్రాజెక్ట్ కాలువ నీరే శరణ్యం..**

సమీపంలో ఉన్న పెండ్లిపాకల ప్రాజెక్ట్ మొదటి కాలువ ద్వారా నీటిని మొండికత్వ వాగులోకి విడుదల చేస్తే వాగుతో పాటు ఊటబావి నిండి, భూగర్భ జలాలు పెరుగుతాయని స్థానికులు చెబుతున్నారు. ఈ చర్య ద్వారా నాలుగు తండాల తాగునీటి అవసరాలతో పాటు పశువులకు కూడా నీరు అందుతుందని వేడుకుంటున్నారు.

**అధికారులు, ఎమ్మెల్యే స్పందించాలి..**

గిరిజన మహిళలు చేతులెత్తి నమస్కరిస్తూ తమకు తాగడానికి గుక్కెడు నీళ్లు ఇప్పించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను దీనంగా కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, నియోజకవర్గ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పెండ్లిపాకల కాలువ నుంచి నీటిని విడుదల చేసి తమ దాహార్తిని తీర్చాలని తండావాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి



?వలిగొండ, అక్షరకలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి. జలంధర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. సమావేశంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, వలిగొండ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన సహకారం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం వార్డు సభ్యులు తమ పరిధిలోని ప్రజా సమస్యలు, చేపట్టాల్సిన పనులను సభ దృష్టికి తీసుకురాగా, నూతనంగా నియమితులైన గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్ వాటిని ప్రాధాన్యతా క్రమంలో చేపట్టేందుకు నమోదు చేసుకున్నారు. ?ఇదే సమావేశంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతలు, సామరస్యం కాపాడేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి షేక్ రసూల్‌లను సర్పంచ్ వెంకటపాపిరెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జనగణనలో బీసీ కులగణన చేర్చాలి

--అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య డిమాండ్

అక్షరకలం ఆలేరు



కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో ఎస్సీ, ఎస్టీల తరహాలోనే బీసీల సమగ్ర వివరాలను కూడా తప్పనిసరిగా పొందుపరచాలని ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అసెంబ్లీలో డిమాండ్ చేశారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే రోడ్‌మోడల్‌గా నిలిచిందని, రాష్ట్రంలో బీసీల జనాభా 56.36 శాతంగా తేలినందున జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపినా కేంద్రం స్పందించకపోవడం సరికాదని విమర్శిస్తూ, రాబోయే జనగణనలో బీసీ కులగణనను చేర్చేలా తెలంగాణ శాసనసభ చేసే ఏకగ్రీవ తీర్మానానికి బీజేపీ ప్రజాప్రతినిధులు కూడా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రైతు రిజిస్ట్రేషన్, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కార్యక్రమం

(అక్షర కలం) మిర్యాలగూడ: సెప్టెంబర్ 11:



రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మేకల రుషేంద్రమణి కోరారు. మిర్యాలగూడ రైతువేదికలో శుక్రవారం రైతులకు రైతు రిజిస్ట్రేషన్, పంటల మార్పిడి మరియు వరి పంటలో పురుగులు, తెగుళ్ల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ పథకాలు, పంటల కొనుగోలు, పంట రుణాలు, బీమా మరియు ఇతర వ్యవసాయ సేవలు పొందేందుకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించుకోవాలని సూచించారు. వరి స్థానంలో కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, వేరుశనగ, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయడం ద్వారా నీటి పొదుపుతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడి, సాగు నష్టాల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. అలాగే వరి పంటలో పురుగులు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యవసాయ శాఖ సూచించిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అవసరం లేని పురుగుమందుల వినియోగాన్ని నివారించి, శాస్త్రీయ పద్ధతుల్లో పంటల యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి టి ఎం గిరి, ఎ ఈ ఓ మలావత్ రమేష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి..

ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..

నూతనకల్, సెప్టెంబర్ 11 ( అక్షర కలం)




అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ప్రతి 45 రోజులకు ఒకసారి జరిగే ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని, లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సునీత హెచ్చరించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ హరి సింగ్, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

-ఆర్డీవో రమణారెడ్డికి వినతి పత్రం సమర్పించిన బిజెపి నేతలు

(అక్షర కలం), మిర్యాలగూడ సెప్టెంబర్ 11 :




భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీవో రమణారెడ్డి కి బిజెపి మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంటు గిరి కొంగరి వెంకటరమణ, మూల రాజు రెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నియంత అరాచక పాలనని అంతమొందిస్తూ భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో సైనిక చర్య ద్వారా నిజాం మెడలు వంచి, సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రజలకు ఉపశమనం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రేపల్లె పురుషోత్తం రెడ్డి, అల్లం అశోక్, బిజెపి జిల్లా కార్యదర్శి చిల్లం చర్ల అభి, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు బంటు యాదగిరి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు మండల సోములు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోనె కవితా రెడ్డి, ఉపాధ్యక్షుడు ఓబీసీ మునగాల శివ, ఉపాధ్యక్షులు చిలుకూరి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ చిలుకూరి శ్యాము, కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజ్, కార్యవర్గ సభ్యుడు నాగరాజ్, ఐటీ సెల్ కన్వీనర్ కంచుకొమ్ముల వేణు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల ప్రాణాలతో చెలగాటం !

నల్గొండ ఎస్సీ హాస్టల్‌లో బాలిక ఆత్మహత్యాయత్నం

వార్డెన్, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం !

3 రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందినా ఉన్నతాధికారులకు అందని సమాచారం

బయటి వ్యక్తులు చెప్పేంతవరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన వసతి గృహ యంత్రాంగం

తల్లిదండ్రులకు, పై అధికారులకు కనీస సమాచారం ఇవ్వని వార్డెన్ తీరుపై అనుమానాలు

నామమాత్రపు పర్యవేక్షణతో మృత్యువు అంచున విద్యార్థుల భవిష్యత్తు

ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు రక్షణ కరువైంది. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వార్డెన్లు, పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యార్థుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నాయి. నల్గొండ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటనలో బాధితురాలు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్ )లో మూడు రోజుల పాటు చికిత్స పొందింది. అయితే, అంతటి తీవ్రమైన సంఘటన జరిగినా వార్డెన్ కనీసం ఉన్నతాధికారులకు గానీ, తల్లిదండ్రులకు గానీ సమాచారం అందించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపానికి అద్దం పడుతోంది.

**దాచేసేందుకు తీవ్ర ప్రయత్నం.!**

ఒకే హాస్టల్‌లో ఉంటున్న అక్కాచెల్లెళ్ల మధ్య జరిగిన చిన్నపాటి వివాదంతో విద్యార్థిని ప్యారాసిటమల్ మాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించినట్లు సంబంధిత శాఖ అధికారులు ద్వారా తెలిసింది. విషయాన్ని తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాల్సింది పోయి, వార్డెన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బయటి వ్యక్తుల ద్వారా విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ (డిడి ) హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని విద్యార్థినిని పరామర్శించాల్సి వచ్చిందంటే పరిస్థితుల తీవ్రత అర్థమవుతోంది.

**పర్యవేక్షణ లోపమా.. బాధ్యతారాహిత్యమా?**

హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు ఎలాంటి చిన్న సమస్య వచ్చినా బాధ్యత వహించాల్సిన వార్డెన్, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కనీసం తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా గోప్యంగా ఉంచడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, సంఘటన జరిగిన తీరు, వార్డెన్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే విషయంపై విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా జిల్లాలోని అన్ని హాస్టల్ ల పై ఆకస్మిక తనిఖీలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే హాస్టళ్లలో భద్రతను గాలికి వదిలేసి, జవాబుదారీతనం లేకుండా ప్రవర్తిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

**ఫోన్ లిఫ్ట్ చేయని డిడి...**

ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల తీరు కూడా తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఘటనపై వివరణ కోరేందుకు సాంఘిక సంక్షేమ శాఖ డిడి కి పలుమార్లు ఫోన్ చేయగా, వారు కనీసం స్పందించకపోవడం గమనార్హం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## -- సర్వసిద్ధం చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశం
## --నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో సెప్టెంబర్ 17న వేడుకలు
## -- శాఖల వారీగా బాధ్యతలు అప్పగింత

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





ఈనెల 17న నిర్వహించనున్న "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి" అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్ల విషయమై శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ నెల 17న నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి సందేశానికి అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన నివేదికను వెంటనే ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సహా సకాలంలో హాజరు కావాలని చెప్పారు. ప్రజాపాలన దినోత్సవానికి హాజరుకావలసిందిగా రూపొందించే ఆహ్వాన పత్రికలను జిల్లాలోని అందరూ ప్రజా ప్రతినిధులు, అధికారులకు అందేలా చూడాలని నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి ని ఆదేశించారు. పోలీస్ పరేడ్ మైదానంలో తాగునీరు, పారిశుధ్యం ఉండేలా చూడాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ను ఆదేశించారు. ప్రథమ చికిత్స ఏర్పాట్లు, అవసరమైన మందులు, అంబులెన్స్ తో సహా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. ఎప్పటిలాగే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేయాలని డి ఈ ఓ ను ఆదేశించారు.ప్రజాపాలన దినోత్సవానికి అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్ ను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కుర్చీలు, టెంట్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలన్నింటిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ జాతీయ పతాక నిబంధనలను దృష్టిలో ఉంచుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు వారి సిబ్బందితో సహా నిర్దేశించిన సమయం ప్రకారం పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, జిల్లా అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వీబీజీ రామ్ జీ తో గ్రామాల సమగ్ర అభివృద్ధి

--22 విభాగాల్లో 318 రకాల పనులు

-- మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జివి రమేష్






అక్షరకలం నల్గొండ

నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో వీబీజీ రామ్ జి కార్యక్రమంలో భాగంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ (వీజీపీపీ ) తయారీపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 15 న గ్రామసభ నిర్వహణ, గ్రామాభివృద్ధి పనులు, ప్రణాళికపై విస్తృత చర్చ. ?16 నుండి 18 వరకు ట్రాన్సెక్ట్ వాక్, రిసోర్స్ మ్యాపింగ్, గ్రామ వనరులు, అవసరాలు, అభివృద్ధి అవకాశాల గుర్తింపు. 19న ఆమోదం, గుర్తించిన పనులకు గ్రామసభ ఆమోదం పొంది ఎంపీడీవో కార్యాలయానికి సమర్పణ. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జివి రమేష్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్ల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా ప్రతి గ్రామానికి పకడ్బందీ, సమగ్ర వీజీపీపీ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో వేజ్ సీకర్స్ సంఖ్యను పెంచి, ప్రభుత్వ సంక్షేమ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఎంపీడీవో యాకూబ్ నాయక్, మాట్లాడుతూ వీబీజీ రామ్ జి ద్వారా మొత్తం 22 విభాగాలకు చెందిన 318 రకాల అభివృద్ధి పనులను గ్రామాల్లో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా ఈ పనులను గుర్తించి వీజీపీపీ లో చేర్చాలని పేర్కొంటూ, సంబంధిత మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కలం వీరులకు 'కలల ఇల్లు' ఏది ?

## --హామీలకే పరిమితమైన అధికారులు, ప్రజాప్రతినిధులు
## --హామీల మాయాజాలంపై రెండు రోజుల నల్గొండ జర్నలిస్టుల రిలే పోరు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజెయు నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణా రెడ్డి , ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 18, 19 తేదీలలో నిర్వహించే ఈ రిలే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో ఈ నెల 18, 19 తేదీల్లో నల్గొండ కలెక్టరేట్ ఎదుట రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజెయునల్గొండ జిల్లా కమిటీ ప్రకటించింది. ఈ దీక్షల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డిలు జర్నలిస్ట్ లతో కలిసి నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డికి శుక్రవారం ఒక అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు. జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన ఇండ్ల స్థలాల సాధన కోసం శాంతియుత పద్ధతిలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కాబట్టి ఈ రెండు రోజుల దీక్షలకు తగిన అనుమతులు మంజూరు చేయాలని వారు తమ లేఖలో కోరారు. ఈ సందర్భంగా టి.యు.డబ్ల్యు.జె. - ఐజెయు నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ ఇళ్లు , ఇళ్ల స్థలాల కోసం ఎన్ని సార్లు ధర్నా లు, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు తాత్కాలిక హామీ లు తప్ప తమ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 18 ,19 తేదీలలో నిర్వహించే ఈ రిలే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సలీం, జిల్లా నాయకులు జిల్లా యాదయ్య, సాక్షి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్,చింత యాదయ్య, రామ్ ప్రసాద్, రెడ్డి పల్లి యాదగిరి, రెమిడాల మధు, ముచ్చర్ల విజయ్, కారింగు శ్రీనివాస్, దశరథ, సాగర్, మదనా చారి, అశోక్, లింగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారానికి సువర్ణ అవకాశం

-- నేడు 'జాతీయ లోక్ అదాలత్'

అక్షరకలం నల్గొండ

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 12, న నల్గొండ జిల్లా కోర్టు సముదాయంలో "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, మోటారు వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ (కోర్టుకు చేరని) వివాదాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు.?ప్రజలు, కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవ సమావేశం 12 న ఉదయం 10:30 గంటలకు నల్గొండ జిల్లా కోర్టు సముదాయంలోని 'న్యాయ సేవా సదన్ లో జరుగుతుందని ఆమె వెల్లడించారు.

# సబ్ కలెక్టర్‌ను కలిసిన విజిలెన్స్ సభ్యులు

అక్షరకలం దేవరకొండ:




దేవరకొండ రెవెన్యూ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కరోలిన్ చింగ్ తియాన్ మావిని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యేకుల అనిత సురేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు క్షేత్రస్థాయి సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక పాలనలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనిపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ.. డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేకుల రాజారావు, చేపూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి -- బీజేపీ డిమాండ్

అక్షరకలం,?చండూరు

తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ చండూరు మున్సిపల్ అధ్యక్షులు భూతరాజు శ్రీహరి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ, ఎంఆర్ఓలకు వినతిపత్రం సమర్పించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలోనే అత్యంత మహోన్నతమైన రోజని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలు, జమీందారీ-జాగీర్దారీ దోపిడీల నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించి, భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక ఘట్టమని గుర్తుచేశారు.?గత ప్రభుత్వాలు ఎమ్ఐఎమ్ పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి, విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం చేశాయని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై జాతీయ జెండాలను ఎగురవేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, తడకమళ్ళ శ్రీధర్, రావిరాల శ్రీను, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు పడసబోయిన శ్రీను, సోమ శంకర్, ఆవుల అశోక్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పేర్ల గణేష్ పాల్గొన్నారు. వీరితో పాటు ఉపసర్పంచులు పల్లపు స్వామి, కడారీ నర్సింహ, దోటి కిరణ్, కర్నాటి శ్రీను, గండు శ్రీకాంత్, వరికుప్పల రామలింగయ్య, నలపరాజు యాదయ్య, నాయకులు దోటి శివ, మంచుకొండ సాగర్, కట్కూరి రామలింగయ్య, వరికుప్పల వెంకన్న, వరికుప్పల విష్ణు, ఇడికూడా శేఖర్, పులిజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.. ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య..

అక్షర కలం/ పినపాక.




ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మణుగూరు లో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సంద ర్భంగా విద్యార్థులకు కళాశాల వాతావరణాన్ని పరిచయం చేస్తూ, వారిలో ఆత్మవిశ్వాసం,స్ఫూర్తి, విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించా రు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో డిగ్రీ విద్య ఒక కీలకమైన మలుపు అని అన్నారు.నూతన విద్యార్థులు కళాశాలలో లభించే విద్యా అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా కాకుండా, ఉన్నత ఫలితాలు సాధించడం, ఉన్నత విద్యను అభ్యసించడం, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం, మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి నిరంతర కృషి ద్వారా వెలికితీ యాలని సూచించారు.జీవితంలో విజయం సాధించాలంటే కలలు కనడం మాత్రమే కాదు.. ఆ కలలను లక్ష్యాలుగా మార్చుకుని, వాటిని సాధించే వరకు నిరంతరం శ్రమించా లి.సమయపాలన, క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మవిశ్వాసం విజయానికి మూలస్తంభాలు" అని ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాలలోని ప్రతి తరగతి గదిని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికగా మార్చేందుకు అధ్యాపకులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు అధ్యాపకులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, పాఠ్యాంశా లతో పాటు కమ్యూని కేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు, జనరల్ నాలెడ్జ్ వంటి అంశాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈరోజు మీరు నూతన విద్యార్థులుగా కళాశాలలో అడుగుపెడుతున్నారు. రేపు ఈ కళాశాల నుంచి మీ విజయ గాథలను సమాజం గుర్తించే స్థాయికి ఎదగాలి. మీలో ప్రతి ఒక్కరూ ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించే దిశగా అడుగులు వేయాలి" అని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడంతో పాటు, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి సేవ చేసే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# కోతుల బెడద నుంచి ప్రజలకు, రైతులకు ఉపశమనం కల్పించే దిశగా మున్సిపల్ కమిషనర్స్ పటిష్ట చర్యలు....

**- జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలో కలిసి సుమారు 6,500 కోతులు ఉన్నట్లు అంచనా....**

**- కోతుల బెడద నివారణకు తక్షణ కర్తవ్యం గా ఉద్యమంలా సమగ్ర కార్యచరణ చర్యలు...**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

మెదక్, సెప్టెంబర్11(అక్షర కలం)



కోతుల బెడద నుంచి ప్రజలకు, రైతులకు ఉపశమనం కల్పించే దిశగా మున్సిపల్ కమిషనర్స్ పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి నర్సాపూర్, తూప్రాన్ మెదక్ మున్సిపల్ కమిషనర్స్ తో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. కోతుల బెడద నివారణకు గత సమావేశంలో చేర్పించిన అంశాలపై తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెదక్ లో సుమారు 3,000 వేల కోతులు, అలాగే నర్సాపూర్లో 2వేల కోతులు, తూప్రాన్ లో 1000, రామాయంపేట మున్సిపాలిటీలో 500 కోతులు కలవని మున్సిపల్ కమిషనర్ నివేదికలు తయారు చేసినట్లు కలెక్టర్ వివరించారు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో చేపట్టి కోతులను పట్టి నిర్మల్ జిల్లాకు తరలించి ఆపరేషన్ అనంతరం ఆ జిల్లాలోనే వదిలి వేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నిర్మూలన ప్రజలకు రైతులకు ఉపశమనం కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.కోతుల బెడద నియంత్రణను ఒక ఉద్యమంలా చేపట్టి దశలవారీగా ముందుకు సాగితే జిల్లాలో సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఇందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని పేర్కొన్నారు. రైతులు, ప్రజలకు కోతుల బెడద నుంచి ఉపశమనం కల్పించి మెదక్ జిల్లాను కోతుల నియంత్రణలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జోజి,డి. పి.ఓ యాదయ్య,మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని తయారు చేసిన విద్యార్థులు....



కొల్చారం, సెప్టెంబర్ 11(అక్షర కలం)

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘనాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి, అనంతరం నిమజ్జనం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణహిత మట్టి గణపతులను ఉపయోగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తయారు చేసిన గణపతి విగ్రహాల్లో ఉత్తమంగా తయారు చేసిన విగ్రహాలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరిత, ప్రియాంక, దివ్య, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాడాస్టల్ రీ- సర్వే పనులను నిర్దేశిత గడువులోగా అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి.....

**- 10 గ్రామాలలో 13,000 ఎకరాలలో రీ సర్వే ప్రక్రియ పూర్తి....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....**



మెదక్, సెప్టెంబర్ 11(అక్షర కలం)

జిల్లాలో జరుగుతున్న కాడాస్ట్రల్ రీ-సర్వే పనులను నిర్దేశిత కాలవ్యవధిలో అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కాడాస్ట్రల్ రీ-సర్వే నిర్వహణ పురోగతిని అదనపు కలెక్టర్ నగేష్,డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృష్ణ తూప్రాన్ బావయ్య సంబంధిత తాసిల్దారులు, సర్వేర్లతో మెదక్ జిల్లాలో రీ సర్వే పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 10 గ్రామాలలో 13,000 ఎకరాల రీ సర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. ఈ సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే సర్వే బృందాల రోజువారీ పనితీరు, ప్రతి బృందం పురోగతి, రోజుకు పూర్తి చేస్తున్న విస్తీర్ణం, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని చెప్పారు.సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కాడాస్ట్రల్ రీ-సర్వే కార్యక్రమం భూ రికార్డులను శాస్త్రీయంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించి ప్రకటించిన విషయం తెలిసిందే.అయితే ప్రస్తుతం నిర్వహించనున్న కులగణనలో బీసీల జనాభాను శాస్త్రీయ పద్ధతిలో లెక్కించకుండా, ఓబీసీ కుటుంబాలను సమగ్రంగా నమోదు చేయకుండా, ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేయకుండా, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించకుండా కులగణన నిర్వహిస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని బీసీ సంక్షేమ సంఘం -- సంగారెడ్డి జిల్లా ఆందోళన వ్యక్తం చేసింది.జాతీయ జనగణనలో బీసీలకు సంబంధించిన ఖచ్చితమైన జనాభా గణాంకాలు అందుబాటులో ఉండాలంటే ప్రతి బీసీ కుటుంబాన్ని, ప్రతి కులాన్ని శాస్త్రీయంగా మరియు పారదర్శకంగా నమోదు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. బీసీల జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లలో న్యాయం జరగాలంటే సమగ్ర కులగణన అత్యంత అవసరమని పేర్కొంది.ఈ డిమాండ్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం -- సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట "బీసీల ధర్మ పోరాట దీక్ష" నిర్వహించారు. ఈ దీక్షలో బీసీ నాయకులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.కులగణనలో ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేయాలని, ప్రతి బీసీ కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని, ప్రతి బీసీ కుటుంబాన్ని ఖచ్చితంగా లెక్కించాలని నాయకులు డిమాండ్ చేశారు. బీసీల జనాభాకు సంబంధించిన ఖచ్చితమైన గణాంకాలు లేకుండా భవిష్యత్తులో బీసీలకు సముచిత న్యాయం చేయడం సాధ్యం కాదని వారు పేర్కొన్నారు.బీసీల భవిష్యత్తు తరాలకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాస్త్రీయమైన, సమగ్ర, పారదర్శకమైన బీసీ కులగణన నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం -- సంగారెడ్డి జిల్లా డిమాండ్ చేసింది.

## దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు.....

**- కోనాపూర్లో దోమల మందు పిచికారీ.....**

**- ప్రజలకు అవగాహన కల్పించిన ప్రజాప్రతినిధులు.....**

కొల్చారం,సెప్టెంబర్ 11(అక్షర కలం)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. గ్రామ సర్పంచ్ మోత్కు నిర్మల, ఉపసర్పంచ్ మల్లేశం తుంకలపల్లి, మురళీధర్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా మందును పిచికారీ చేశారు.ఈ



సందర్భంగా సర్పంచ్ మోత్కు నిర్మల మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దోమల నివారణకు ప్రత్యేక మందును వినియోగిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమలు ఎక్కువగా వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఖాళీ కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పనికిరాని పాత్రలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ప్రజలు కూడా గ్రామ పంచాయతీకి సహకరించి తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

గ్రామ ప్రజలకు విజ్ఞప్తి...

లి ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి.

లి ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లి అవసరమైనప్పుడు దోమ తెరలను ఉపయోగించాలి.

లి దోమల నివారణ చర్యలకు గ్రామ పంచాయతీకి సహకరించాలి. "దోమలను తరిమేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించారు. "పరిశుభ్ర గ్రామం -- ఆరోగ్యవంతమైన గ్రామం.. మన గ్రామం -- మన బాధ్యత" అని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

యూఎఫ్‌బీయూ పిలుపుతో బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంగారెడ్డి లోని బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, బీఈఎఫ్ఐ, ఏఐఆర్ఆర్‌బీఈఏ తదితర బ్యాంకు ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో ఈ సమ్మె కొనసాగుతోంది. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ సమ్మె కారణంగా బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేశారు.




## జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ

**ఖజానా నిర్వహణలో నిబంధనలు, పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలి**

**సీనియర్ డీఏజీ ఎం. నరేష్ కుమార్**

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



తెలంగాణ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎం. నరేష్ కుమార్ ( ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అధికారి) శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఖజానా కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈనెల 7 నుండి కొనసాగుతున్న వార్షిక ఆడిట్‌లో భాగంగా చివరి రోజున ఆయన కార్యాలయాన్ని సందర్శించి, వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌తో పాటు జిల్లాలో పనిచేస్తున్న ఏటీఓలు, ఎస్‌టీఓలతో ఆయన సమావేశమై ఖజానా నిర్వహణ, ఆడిట్ అంశాలు, కార్యాలయ విధులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలు (రాబ్ఘీఅఎఅస్త్ర చాబఎత్ ఘుతీుం), ప్రస్తుత ఆడిట్ అభ్యంతరాలు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల నిర్వహణలో నిబంధనలు, విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ×ఖీవీ×ూ పోర్టల్ ద్వారా పేపర్‌లెస్ ఆన్‌లైన్ బిల్లుల సమర్పణ జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు, సిబ్బంది విధి విధానాలను పూర్తిగా అవగాహన చేసుకొని, ఎలాంటి లోపాలకు తావులేకుండా బిల్లుల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.పెన్షనర్లకు సంబంధించిన పెన్షన్ల చెల్లింపుల ప్రక్రియను సక్రమంగా, సకాలంలో నిర్వహించాలని, అదేవిధంగా నెలవారీ అకౌంట్స్ నిర్ణీత గడువులోగా అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.ఖజానా కార్యాలయాల్లో రికార్డులు, రిజిస్టర్లు, ఆర్థిక లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని, ప్రభుత్వ నిధుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. జిల్లా ఖజానా కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, విధుల అమలు, ఆడిట్ ప్రక్రియకు సంబంధించి చేపడుతున్న చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఏ టి ఓ లు, ఎస్‌టీఓలు సంపత్ స్వరూప్, రాజారెడ్డి, శారద, ఏటీఓలు, జిల్లా ఖజానా కార్యాలయంలోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# వినోభా భావే ఆశయాలను కొనసాగించాలి -గాజుల అనిల్ కుమార్

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

స్వాతంత్ర సమరయోధుడు, భూదానోద్యమ పితామహుడు వినోబాభావే ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ సర్వోదయ మండల్ సంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, అందోలు నియోజకవర్గ ఇంచార్జ్ గాజుల అనిల్ కుమార్ అన్నారు. వినోభాభావే 131వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాజుల అనిల్ కుమార్ మాట్లాడుతూ వినోబా భావే పేద ప్రజల ప్రయోజనాల కోసం14 సంవత్సరాల పాటు పాదయాత్ర చేసి భూదానోద్యమం ద్వారా భూములను సేకరించారని గుర్తు చేశారు. అయన సేకరించిన భూములు పేద ప్రజలకు అందక ఆక్రమణలకు గురికావడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో భూదాన్ మండల నాయకులు చిరంజీవి, దార్మిక సేవా సమితి సభ్యులు కరునేశ్వర్, పల్లె రమేష్, మణికంఠ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# పూసపల్లి నిర్వాసితులకు ముందు న్యాయం.ఆ తర్వాతే జేకే --5 గ్రామసభ" నిర్వహించాలి. - --- అఖిలపక్షం నాయకులు.




అక్షర కలం ఇల్లెందు ప్రతినిధి:-

ఇల్లందు పట్టణంలోని జెకె 5 విస్తరణలో భాగంగా చేపట్టిన పూసపెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ముందు నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే గ్రామసభ నిర్వహించాలని ఇల్లందు అఖిలపక్ష నాయకులు సింగరేణి యాజమాన్యానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్యాకేజీ, పునరావాసంపై స్పష్టత లేకుండా గ్రామసభ నిర్వహిస్తే అంగీకరించమని, పూసపల్లి ప్రాజెక్టు ఆవరణ తర్వాత వదిలే ప్రాంతాన్ని సింగరేణి అభివృద్ధి చేయాలని, మిగిలిన ప్రాంతాన్ని రెవెన్యూ శాఖకు అప్పగించి ఇంటి పట్టాలు ఇవ్వాలని విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి రాజు, శుక్రవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో వారు పేర్కొన్నారు. తిలక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని జేకే -5 పూసపల్లి ఓసీకు సంబంధించి గ్రామసభ నిర్వహించేందుకు ఎమ్మార్వో సమాచారం ఇవ్వడంతో, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీల పరిధిలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఓసీ ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే నిర్వాసితులు, రైతులు, భూములు కోల్పోయే కుటుంబాలు, గ్రామ ప్రజల హక్కులు మరియు భవిష్యత్ జీవనోపాధిపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధనసరి స్రవంతి రాజు లు మాట్లాడుతూ, నిర్వాసితులకు ముందుగా న్యాయమైన ప్యాకేజీని ప్రకటించి, పునరావాసంపై పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం గ్రామసభ నిర్వహించి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం కాకుండా, ప్రభావిత ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అన్ని అంశాలపై ముందుగానే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు అన్నారు.



సింగరేణికి కీలక డిమాండ్లు నిర్వాసిత కుటుంబాలకు న్యాయమైన ప్యాకేజీని అధికారికంగా ప్రకటించాలని,
నిర్వాసితుల పునరావాసంపై స్పష్టమైన ప్రణాళిక, హామీ ఇవ్వాలని,
సింగరేణి కార్యకలాపాల అనంతరం వదిలే ప్రాంతాన్ని సింగరేణి యాజమాన్యం దత్తత తీసుకొని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, సింగరేణి అవసరాలకు సంబంధం లేని మిగిలిన ప్రాంతాన్ని రెవెన్యూ శాఖకు అధికారికంగా హ్యాండోవర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి పట్టాలు మంజూరు చేసే చర్యలు చేపట్టాలని
"ప్రజల భూములు, నివాసాలు, జీవనోపాధిపై ప్రభావం చూపే నిర్ణయాల విషయంలో ముందుగా ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. నిర్వాసితులకు ప్యాకేజీ, పునరావాసంపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్న తర్వాతే గ్రామసభ నిర్వహించాలన్నారు. వదిలే ప్రాంతాల అభివృద్ధి, మిగిలిన ప్రాంతాన్ని రెవెన్యూ శాఖకు అప్పగించడం, అర్హులైన కుటుంబాలకు ఇంటి పట్టాల అంశాలపై కూడా స్పష్టమైన హామీ అవసరం." అని సర్పంచ్ లు పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశాలపై సింగరేణి యాజమాన్యం, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో స్పష్టమైన నిర్ణయం తీసుకుని, అధికారికంగా తెలియజేసిన అనంతరమే గ్రామసభ నిర్వహించాలని వారు కోరారు. అలా చేయకుండా గ్రామసభ నిర్వహించేందుకు చర్యలు కొనసాగిస్తే, విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అఖిలపక్షంగా ప్రజాస్వామ్యబద్ధమైన, చట్టబద్ధమైన మార్గాల్లో తమ అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలు చేపడతామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిలక్ నగర్ ఉప సర్పంచ్ కాసిం, షేక్ నభి, పూణెం సురేందర్, ఎట్టి హరికృష్ణ, వడ్ల శీను, మంచాల వెంకన్న,తండ్ర నాగరాజు, భాస్కర్, క్లింటు, మొగిలి, చిన్నారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా ఆర్ ఐ -2 ను పర్మినెంట్ గా ఏర్పాటు చేయాలి.---

ఇల్లందు నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ,సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు.



అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

ఇల్లందు మండల, టౌన్ ఆర్ ఐ ఒకరే అవడంతో సర్టిఫికెట్ జారీ లో జాప్యం జరుగుతుందని దీంతో ప్రజలు విద్యార్థులు సకాలంలో ధ్రువపత్రములో అందుకో లేక పలు ఇల్లందులకు గురికావాల్సి వస్తుందని వెంటనే ఆర్ ఐ-2 ను పర్మనెంటుగా నియమించాలని తెలుగుదేశం ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఇల్లందు మండల ఆఫీస్ కు సర్టిఫికెట్ కోసం వచ్చే ప్రజల ఇబ్బంది పడకుండా చూడాలని ఇల్లందు ఎమ్మార్వో కి ఇల్లందు తెలుగుదేశం పార్టీ బృందం వినతి పత్రం అందచేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్టిఫికెట్ కోసం వచ్చే ప్రజలు ఇబ్బంది పడొద్దని వీలైనంత త్వరగా సర్టిఫికెట్లు జారీ చేయాలని కొంతమంది సర్టిఫికెట్ల కోసం ఇబ్బంది పడుతూ తమ దృష్టికి రావడంతో మాట్లాడి సర్టిఫికెట్ జారీలో జాప్యం లేకుండా చూడాలని, అధికారులను సంప్రదించి ఆర్ ఐ -2 ను పర్మినెంట్గా ఏర్పాటు చేసుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని వారు తెలిపారు. ఎమ్మార్వో స్పందిస్తూ నేను వచ్చిన తరువాత ఎలాంటి సర్టిఫికెట్ ఆగట్లేదని ఒకటి రెండు సర్టిఫికెట్లు ఏమైనా ఆగితే అధికారులను పిలిచి క్లియర్ చేస్తున్నామని, పై అధికారుల తో మాట్లాడి పర్మినెంట్గా ఆర్ ఐ -2 ను ఏర్పాటు చేసే విధంగా చూస్తామని ఎ ట్టి పరిస్థితిలో సర్టిఫికెట్ల విషయంలో ప్రజలను ఇబ్బంది గురికాకుండా చూస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ,గుగ్గల రాజేష్, ముక్కు శ్రీవేద్,పొదిలా శ్యామ్,బాసాని నవీన్, భాస్కర్,బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పారంపర్య వైద్యానికి ప్రభుత్వ గుర్తింపునివ్వాలి

- పూర్వ వైభవం తీసుక రావాలి.
- పారం పర్య వైద్య మహా సంఘం అభ్యర్థన
- సదస్సు వివరాలు వెల్లడించిన సంఘం గౌరవ సలహాదారులు రామడుగు వీరభద్రాచారి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం:పారం పర్య వైద్యానికి ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని పారంపర్య వైద్య మహా సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 8,9,10 తేదీల్లో భద్రాచలంలో అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలి ల నిత్య అన్నదాన సత్రంలో పారం పర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ మేరకు సదస్సు వివరాలను సంఘం గౌరవ సలహాదారులు రామడుగు వీరభద్రాచారి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు . ఈ సదస్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, బీహార్,కేరళ, కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి పారం పర్య వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సదస్సులో భారతీయ సనాతన ఆయుర్వేద సిద్ధ వైద్యం, వైద్య విధానాలు , వైద్య గ్రంథాలు , దేశమంతటా వేల సంవత్సరాల నుండి విస్తరించి ఉన్న మన దేశ వారసత్వ సంపదకు మనమంతా వారసులమేనన్నారు. మన వైద్యాన్ని మనం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. మన పారం పర్య వైద్యానికి ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు ను




సాధించేందుకు ఈ పారం పర్య మహా సంఘం ముందుకు సాగుతున్నట్లు పలువురు వక్తలు ఉద్ఘాటించినట్లు తెలిపారు . ఈ సదస్సుకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సంఘం గౌరవ సలహాదారు రామడుగు వీరభద్రాచారి స్వయంగా తయారు చేసిన జీవ గడియారం (బయో క్లాక్)ను శివక్షేత్ర పీఠాధిపతులు శివ స్వామీజీ చేతుల మీదుగా ఆయురారోగ్య ప్రదాత అయిన శ్రీ ధన్వంతరీ భగవానుడి కాంస్య విగ్రహాన్ని బహుకరిస్తూ అభినందించి ఆశీర్వదించినట్లు తెలిపారు. తెలంగాణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొంత యాత్రీ మహర్షి , ఏపీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్ శ్రీనివాసులు, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ పుత్తూరు సెల్య వైద్యులు చంద్రశేఖర రాజు, వైద్య రత్న, అడవిదేవుడు జమాల్ ఖాన్, యోగి శ్రీ సిద్ధ రామయ్య, మెడిటస్ ప్రొఫెసర్ టీడీయూ బెంగుళూరు హరిరామ మూర్తి, గౌరవ అధ్యక్షులు సర్జన రమేష్, గౌరవ సలహాదారులు దాడే వెంకట్రావ్ , ఉపాధ్యక్షులు కామంచి శ్రీనివాస్, భాను ప్రసాద్, కోశాధికారి దుర్గా. రాణి, ఉప కోశాధికారి అరుణాజ్ సహాయ కార్యదర్శులు రాజయ్య, రామకృష్ణయ్య, వెంకటేశ్వర రెడ్డి, వహీద్ అలీ, పద్మారావు, మోహన్ , రవీందర్, ఆనందం, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొని అభినందించారు.

ఈ జీవ గడియారం ప్రాముఖ్యత : శరీరంలోని త్రి దోషాలైనా వాత, పిత్త, కఫం సమతుల్యతపై మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఈ ముడు దోషాలు ఏ మాత్రం అసమ తుల్యతకు గురైనా రోగాల బారిన పడతామన్నారు. ఈ జీవ గడియారం ఏ సమయంలో ఏ పని చేయాలనేటువంటి దినచర్యను, ఆయా సమయాలలో వాత , పిత్త, కఫాల దోషాలను తెలుపుతుందన్నారు. ఈ జీవ గడియారం నిరంతరం దినచర్య తో పాటు మనకు క్రమశిక్షణ నేర్పుతుందనీ వివరించారు.

## భద్రాచలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్.



అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ 2026 ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో రన్నర్పుగా పాల్వంచ అసోసియేషన్ జట్టు నిలవడం జరిగింది అలాగే విన్నర్స్ గా భద్రాచలం మండల అసోసియేషన్ జట్టు నిలవడం జరిగింది. దీనికి సహకరించిన అందరికి కూడా మా భద్రాచలం మండల అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇట్లు భద్రాచలం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ కమిటీ.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన. జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ పంపన రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, జిల్లా కార్యదర్శి విజయ్, జిల్లా మాజీ అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటపతి రాజు, బూర్గంపాడు మండల అధ్యక్షులు బాలకృష్ణ ,భద్రాచలం మండల అధ్యక్షులు మోహన్, మండలం అధ్యక్షులు నాగరాజు, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి జానీ, బూర్గంపాడు మండల ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి,భద్రాచలం మండలం ఉపాధ్యక్షులు ఆర్.భాస్కర్, భద్రాచలం మండల గౌరవ సలహాదారు కొక్కిరేణి అశోక్, భద్రాచలం మండలం గౌరవ సలహాదారు శోభన్ బాబు, కనితి శ్రీనివాస్, మరియు పాల్వంచ బూర్గంపాడు భద్రాచలం మండల సభ్యులు ప్లేయర్స్ తదితరులుపాల్గొన్నారు.

## సుభాష్ నగర్ వాసుల 'ఆశాజ్యోతి' ఎయిడెడ్ స్కూల్.

సర్పంచ్ పూనెం కృష్ణ, ఎంఈఓ బెక్కంటి శ్రీనివాస్ రావు,

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం సుభాష్ నగర్ కాలనీలో పనిచేస్తున్న గోపాలకృష్ణ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల స్కూల్ గ్రామస్తులఆశాజ్యోతి గా నిలుస్తుందని భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్.పూనెం.కృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. బలహీన బడుగు వర్గాలకు అభ్యున్నతి కోసం మూడు దశాబ్దాల కాలము నుండి అంకితభావంతో సుభాష్ నగర్ లో ఈ పాఠశాల పేద విద్యార్థులకు ఆశాదీపంగా పనిచేస్తుందని వార్డు నెంబర్ గోపి తెలిపారు. ఈ పాఠశాలల 1995 ఒక చిన్న గుడిసెలోలి ప్రారంభమైన ఈ పాఠశాల 2022 లో జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని జిల్లా కలెక్టర్ చేతులమీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది అనంతరం 2023 సంవత్సరము లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయగా అవార్డు స్వీకరించటం ఆమె కృషికి నిదర్శనమని వార్డు మెంబర్ గోపి హర్షధ్వనాలమధ్యప్రధానోపాధ్యాయిని కృషిని అభినందించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వేంపాటి ఉషారాణి చెప్పటంతో అక్కడ ఉన్న ప్రతి ఒక్కరు ఆశ్చర్యంతో ఆనందం వ్యక్తం చేశారు. 1996 గోదావరి వరదల్లో పాఠశాల మొత్తం శిథిలావస్థకు చేరి కింద పడిపోవటంతో దిక్కుతోచని స్థితిలో ఆ కాలనీవాసులు నానాజీ వారిని ఒప్పించి మెప్పించి తాత్కాలిక రేకుల షెడ్డు నిర్మించి 2020 అదే షెడ్లో పాఠశాలను నిర్వహించారు. అనంతరం పలుమార్లు వరదల్లో రేకుల షెడ్డు కూడా ప్రమాదంగా మారటంతో ఎప్పుడు షెడ్డుపడి విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందో అని ముందస్తు జాగ్రత్తతో ప్రధానోపాధ్యాయిని ఐటిసి పేపర్ బోర్డ్ సారపాక వారి సహాయం కోసం పలుమార్లు అభ్యర్థన చేయటంతో కంపెనీ ప్రతినిధులు సర్వే నిర్వహించి పాఠశాల అవసరాన్ని గుర్తించి 2022 కరస్పాండెంట్, ప్రధాన ఉపాధ్యాయుని సమన్వయంతో పాఠశాల భవన నిర్మాణానికి 20% ఆర్థిక సహాయాన్ని ఐ టి సి కంపెనీకి అందించి నూతన పక్క భవనాన్ని నిర్మించి పాఠశాల ప్రాంగణం చుట్టూ ప్రహరి గోడ నిర్మాణంతో జిల్లాలోనే ఒక మోడల్ స్కూల్ మైమరిపించే విధంగా పాఠశాల పనిచేస్తున్నట్లు గ్రామస్తులు నూకా రత్నం తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాల పక్కా భవనం పిల్లలందరికీ పక్కా రన్నింగ్ వాటర్ తో కూడిన మరుగుదొడ్లు,వాష్ బేసిన్ అన్ని రకాల వసతులు ఈ పాఠశాల సొంతం అని వారు అభిప్రాయం తెలియజేశారు. గ్రీన్ భద్రాద్రి వారి సహాయ సహకారాలతో పాఠశాల ప్రాంగణం మొత్తం పెద్దపెద్ద వృక్షాలతో పచ్చని వాతావరణానికి ఈ పాఠశాల కేరాఫ్ అడ్రస్ గా మారింది అని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో ఈ పాఠశాలలో ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్,గణితం అంశాలలో కనీస అభ్యసనా సామర్థ్యాలు సాధించి మౌఖికంగా ఏ లెక్కలు అడిగినా టక టక చెప్పి అందర్నీ అబ్బురపరచటం గమనార్హం అని మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేతులమీదుగా విద్యార్థులందరికీ నూతన ఏకరూప దుస్తులు అందించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అందరి సమక్షంలో ప్రధానోపాధ్యాయని, మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు విచ్చేసిన గ్రామ సర్పంచ్ పూనెం. కృష్ణను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం.కృష్ణ, వార్డు నెంబర్ కావూరి.గోపి,మండల ఏపిఎం, టైలర్ దాసు, పాఠశాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపికృష్ణ, ఎండిఎం. నిర్వాహకురాలునూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు2026

అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్11:

జిల్లా పరిషత్ హై స్కూల్ అక్కెనపల్లి, కెసిఆర్ నగర్ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న శ్రీ రాచకొండ భూపాల్ విద్యారంగంలో చేస్తున్న విశిష్ట సేవలు, వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహం మరియు సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యాన్ని గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు -- 2026కు



ఎంపికయ్యారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు, సృజనాత్మకతను వెలికితీసేందుకు వివిధ విద్యా, సాంస్కృతిక మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ భూపాల్ విశేష కృషి చేస్తున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో విద్యా ఫలితాలు, వినూత్న బోధనా విధానాలు, సహపాఠ్య కార్యక్రమాలు, హరితహారం, విద్యార్థుల ప్రత్యేక ప్రతిభ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ అక్కెనపల్లి, కెసిఆర్ నగర్లో విద్యార్థులతో పోస్టర్ తయారీ, అవగాహన కార్యక్రమాలను భూపాల్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. జనాభా పెరుగుదల,పర్యావరణ పరిరక్షణ,నాణ్యమైన విద్య, ఆరోగ్యం,లింగ సమానత్వం, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గతంలో కూడా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ మరియు స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ రాచకొండ భూపాల్ ని ఘనంగా సన్మానించారు.

## సంఘం అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ భాద్యతగా పని చేయాలి

కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరావు

వెంకటాపురం , సెప్టెంబర్ 11 (అక్షర కలం ) : కమ్మ సంఘం అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ భాద్యతగా పని చేయాలని శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరావు కమ్మ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం ( నూగూరు )లో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సేవా సంఘం ములుగు జిల్లా త్రైమాసిక సమావేశం ఆత్మకూరి పట్టాభి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సూరపనేని నాగేశ్వరావు మాట్లాడుతూ కమ్మ సంఘం మరింత పటిష్టం కోసం ప్రతీ ఒక్క కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా శాశ్వత సభ్యత్వాలు, జిల్లా స్థాయిలో కార్తీక మాస వన భోజనాలు, 2027 సంవత్సర డైరీలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు సూర్యదేవర కిషోర్ కుమార్, ఆచంట ప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి కొత్త గోపాల్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి అట్లూరి కమ్మ కుటుంబబీకులు పాల్గొన్నారు.




# గణేష్ నిమజ్జన ప్రాంతాలలో నీటిమట్టలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,11)

గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతోంది. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అవసరమైన అన్ని భద్రతా, మౌలిక వసతుల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అదనపు ఎస్పీ ఎం .డి.రియాజ్ ఉల్ హక్, ఆర్ డి ఓ రమేష్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సంబంధిత పోలీస్ అధికారులు, మున్సిపల్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, =ఉదీ తదితర శాఖల అధికారులు కలిసి నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు, ఉట్కూరు పెద్ద చెరువు, మక్తల్ దండు మూల చెరువు, కృష్ణలోని కృష్ణ నది ప్రాంతాలను చెరువుల వద్ద నీటి మట్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం గణేష్ లు పెద్దగా ఉంటే చెరువులలో వాటర్ లెవెల్స్ తక్కువగా ఉన్నందున పెద్ద గణేష్ లకు కృష్ణ నదిలో లేదా ఇతర ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది అని తెలిపారు. అలాగే భక్తులు, నిర్వాహకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో చెరువుల్లో నీటి లోతు, నీటి పరిస్థితి, నిమజ్జన ప్రాంతాల భద్రత, లైటింగ్ సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత, క్రేన్ల ఏర్పాటు, బ్యారికేడింగ్, వాహనాల రాకపోకలు, పార్కింగ్, ప్రజల ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు



తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో రాత్రి సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగినంత విద్యుత్ మరియు లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా చెరువు పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ల ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చెరువులను నీటిమట్టాలను పరిశీలించడం జరిగిందని, పై అధికారుల చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. కృష్ణా నదికి లేదా చెరువు లోతు ప్రాంతాలను గుర్తించి అక్కడ నిమజ్జనం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చెరువుల వద్ద ముందస్తు అవసరమైన ఏర్పాట్లను అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్, =ఉదీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమం శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రావణమాసం చివరి శుక్రవారం.. ఆలయాల్లో భక్తుల సందడి

### అమావాస్య సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు





గద్వాల టౌన్ అక్షరకలం:

శ్రావణమాసం ముగింపు సందర్భంగా వచ్చిన చివరి శుక్రవారం, అదే రోజు అమావాస్య కావడంతో గద్వాల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతరేవుల,పిలిగుండ్ల, అగ్రహారం,దౌదర్‌పల్లి,చేనుగొనిపల్లి, ,హమాలి కాలనీ తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దీంతో ఆయా ఆలయాల పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ నాగుల్ యాదవ్ మాట్లాడుతూ శ్రావణమాసం మొత్తం గద్వాల పట్టణ ప్రజలు నిష్ఠ, నియమాలతో భక్తిశ్రద్ధలు పాటించారని తెలిపారు. నెల రోజుల పాటు మాంసాహారం, మద్యానికి దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపారని పేర్కొన్నారు. అమావాస్య సందర్భంగా పలువురు దాతలు ముందుకు వచ్చి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాల్లో భజనలు, ఆటపాటలు, ప్రత్యేక పూజలతో గద్వాల పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం పెంపు.. పాలాభిషేకం

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ధరూర్ మండల నాయకులు



గద్వాల్ టౌన్ అక్షరకలం:

గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచుతూ ప్రభుత్వం జీఓ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ధరూర్ మండల నాయకులు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధరూర్ మండల కేంద్రంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రిజర్వాయర్ సామర్థ్యం పెంపునకు సంబంధించిన జీఓ కాపీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేకు అందజేయడం పట్ల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధరూర్ సర్పంచ్ డీఆర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ రైతాంగం, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రిజర్వాయర్ సామర్థ్యం పెంపుతో రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశం ఉందని, సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధరూర్ రామన్న, దర్శల్లి, కర్రెప్ప, సంజీవ్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై రైతుల ఆగ్రహం నాణ్యమైన విద్యుత్ అందించాలి

### కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే మార్చాలి: డీకే. స్నిగ్ధ రెడ్డి

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

దరూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట వ్యవసాయ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే. స్నిగ్ధ రెడ్డి రైతుల ఆందోళనకు మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యమైన విద్యుత్ అందక మోటార్లు కాలిపోతూ రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించాలని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుల ప్రయోజనాల కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని కోరారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రెండు రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఈ అబ్దుల్ కరీం, డీఈ రవి ప్రసాద్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను తాత్కాలికంగా విరమించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడి ఆగమనం పేరుతో ట్రాఫిక్ ఇబ్బందులు చేస్తే కఠిన చర్యలు

### రోడ్లపై డ్యాన్సులు, ట్రాఫిక్ జామ్ చేస్తే కేసులు: ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు

గద్వాల్ టౌన్ అక్షరకలం:

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణపతి విగ్రహాల ఆగమనం, నిమజ్జనం పేరుతో రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు హెచ్చరించారు. శుక్రవారం ట్రాఫిక్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఉత్సవ




కమిటీలు, ప్రజలకు పలు సూచనలు చేశారు. విగ్రహాల తరలింపు సమయంలో రహదారులను పూర్తిగా దిగ్బంధించకూడదని, అంబేద్కర్ చౌక్, కృష్ణవేణి చౌక్, సుంకులమ్మ మెట్టు, మెయిన్ రోడ్, నల్లకుంట--రాజీవ్ మార్గ్, బస్టాండ్ రోడ్డులో విగ్రహాల వాహనాలను నిలిపి డ్యాన్సులు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ వాల్స్ వినియోగించకుండా నిర్ణీత శబ్ద పరిమితులను పాటించాలని సూచించారు. రహదారులను ఆక్రమించేలా మండపాలు ఏర్పాటు చేయకుండా ముందస్తు అనుమతులు పొందాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినా, హంగామా చేసినా డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర వాహనాలైన 108, అంబులెన్స్‌లకు తప్పనిసరిగా దారి ఇవ్వాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై మోటారు వాహనాల చట్టంతో పాటు ఇతర చట్టాల ప్రకారం జరిమానాలు, కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ బాలచంద్రుడు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను 112కు లేదా గద్వాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. "పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోండి.. ప్రజలకు ఇబ్బందులు కలిగించకండి" అని ఎస్ఐ బాలచంద్రుడు సూచించారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళాలు అందించిన దాతలకు ఘన సన్మానం

గద్వాల్ టౌన్ అక్షరకలం:

గద్వాల్ పట్టణంలోని 3వ వార్డు హమాలీ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళాలు అందించిన దాతలను కౌన్సిలర్ నాగులు యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఆలయానికి అవసరమైన వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ నిర్మాణానికి రూ.35,000 విరాళంగా అందించిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ప్రతాప్ రెడ్డి, సీసీ కెమెరాలకు సంబంధించిన టీవీని అందించిన ప్లంబర్ వెంకట్రాములు, మోటార్ కోసం రూ.14,000 అందించిన రామాంజనేయులు, అలాగే మేళచెరువు కోసం రూ.10,000 నగదు విరాళం



అందించిన నవోదయ కోచింగ్ సెంటర్ గిరి సార్‌లను కౌన్సిలర్ నాగులు యాదవ్, కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాతల చేత ఆలయంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్, పైప్‌లైన్, ఇతర సౌకర్యాలను ప్రారంభోత్సవం చేయించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించిన దాతలకు కౌన్సిలర్ నాగులు యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని ఆయన అన్నారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగాధర్ రెడ్డి, గడ్డం నరసింహ, లక్ష్మన్న, సర్వేశ్వర రెడ్డి, వెంకట్రాములు, జనార్ధన్ గౌడ్, పర్శ, శివన్న, జి. చిన్నయ్య తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రావణమాసానికి వీడ్కోలు

### నెలరోజుల పాటు ఆలయాల్లో మార్మోగిన భక్తిగీతాలు.. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక శోభ

మహమ్మదాబాద్, సెప్టెంబరు 11. అక్షర కలం:

పవిత్రమైన శ్రావణమాసం నేటితో ముగియడంతో మహమ్మదాబాద్ మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.



నెలరోజులుగా శ్రావణమాస పర్వదినాలను పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తజన సందోహంతో కిక్కిరిశాయి. శ్రావణమాసంలో వచ్చే సోమ, శనివారాలను పురస్కరించుకుని పలువురు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ఇష్టదైవాలను భక్తిశ్రద్ధలతో కొలిచారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకున్న భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసమేతంగా ఆలయాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

#### పల్లెల్లో ఆధ్యాత్మిక సందడి

నెలరోజుల పాటు ఆలయాల్లో నిత్య పూజలతో పాటు భజనలు, కీర్తనలు, ఇతర భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళల్లో ఆలయ ప్రాంగణాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తిగీతాలతో పల్లెల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. శ్రావణమాసం ముగింపు సందర్భంగా పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. నెలరోజుల పాటు భక్తి పారవశ్యంలో దైవారాధన చేసిన భక్తులు పవిత్ర శ్రావణమాసానికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు.

## హాస్టల్ డిపాజిట్ ఫీజు తగ్గించాలి

### ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తగిన రాయితీ కల్పించాలి

### -- పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప

మహబూబ్‌నగర్. సెప్టెంబర్ 11 అక్షర కలం : పాలమూరు యూనివర్సిటీ వసతి గృహాల్లో విద్యార్థులపై భారం పడకుండా మెస్ డిపాజిట్ ఫీజును తగ్గించాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వారి ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తగిన రాయితీ కల్పించాలని పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప ఆధ్వర్యంలో నాయకులు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. గత ఏడాది వసతి గృహాల్లో వివిధ సామాజిక వర్గాలకు వేర్వేరుగా డిపాజిట్ ఫీజులు ఉండేవని వారు గుర్తుచేశారు. అయితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు ఒకే విధంగా రూ.18,100 పురుషులకు, రూ.16,100 మహిళలకు చెల్లించేలా సర్క్యులర్ జారీ చేయడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై ఆర్థిక భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఏడాది రాయితీలు కొనసాగించాలి

గత ఏడాది బీసీ విద్యార్థులకు పురుషులకు రూ.12,100, మహిళలకు రూ.19,100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పురుషులకు రూ.11,100, మహిళలకు రూ.9,100, ఓసీ విద్యార్థులకు పురుషులకు రూ.18,100, మహిళలకు రూ.16,109గా ఫీజులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం అన్ని వర్గాలకు ఒకే రుసుము విధించడం సరికాదన్నారు.

ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో నేరుగా ఫీజు మొత్తాలను జమ చేస్తున్న నేపథ్యంలో యూనివర్సిటీకి నిర్వహణ భారం పెరుగుతోందని రిజిస్ట్రార్ వివరించినట్లు విద్యార్థి నాయకులు తెలిపారు. అయితే ప్రారంభంలోనే రూ.18 వేలకుపైగా చెల్లించాల్సి రావడం బదులు, బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుందని తాయప్ప పేర్కొన్నారు.

రూ.18 వేల ఫీజును రూ.12 వేలకు తగ్గించాలి

హాస్టల్ డిపాజిట్ ఫీజును రూ.18 వేల నుంచి రూ.12 వేలకు తగ్గించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రత్యేక రాయితీ కల్పించాలని కోరారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని యూనివర్సిటీ అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల వినతిపై రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందిస్తూ ఉపకులపతితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తాయప్ప తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు శివాజీ, రాకేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో విద్యుత్ కోతలు ఎత్తివేయాలని కోరుతూ జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా చేపట్టిన రైతులు

**జగిత్యాల సెప్టెంబర్ 11 (అక్షర కలం**

జిల్లాలో కరెంటు కోతలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కావడం లేదన ఆరోపిస్తూజగిత్యాల--నిజామాబాద్ జాతీయ రహదారిపై చల్‌గల్ వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విద్యుత్ కోతలు, హెచ్చుతగ్గులతో పంటలు దెబ్బతింటున్నాయని, మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల--నిజామాబాద్ జాతీయ రహదారిపై చల్‌గల్ వద్ద రైతులు పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు సాగునీరు అందడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల



సమయంలో 24 గంటల విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ప్రస్తుతం కనీసం 7 గంటల విద్యుత్ కూడా అందడం లేదని ఆరోపించారు. తరచూ విద్యుత్ కోతలు, వోల్టేజ్ హెచ్చుతగ్గుల కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని, రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే విద్యుత్ సరఫరాను మెరుగుపరచి రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు

# హిమ్మత్‌నగర్‌లో మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వీణవంక, సెప్టెంబర్ 11 (అక్షర కలం):**

వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో జమ్మికుంట



ఆదిత్య, అమృత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ (గైనకాలజిస్ట్) గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా షుగర్ పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను అందజేశారు. గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలకు ఆస్పత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్‌లోనూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తెలిపారు..

# ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి

**దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులే..**

**18 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**హుజురాబాద్,సెప్టెంబర్11 ( అక్షర కలం ):**

సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల వల్లే దేశ



భవిష్యత్తు మారుతుందని, వారి సేవలను సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని గుర్తించినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. హుజురాబాద్ మండలంలో 'నో అడ్మిషన్స్' అనే బోర్డు పెట్టే స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఇందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, మండలంలోని వివిధ కాంప్లెక్స్‌లకు చెందిన 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాళ్లు దేవరం శోభారాణి, అనురాధ, శ్రీభవాని, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శరెడ్డి, అజ్మీరా రవినాయక్, చక్రధర్, భాగ్యరేఖ, కొండి రవీందర్, కొంపల్లి సంజీవ్‌తో పాటు మండలంలోని ఉపాధ్యాయులు, విద్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న రేవంత్ సర్కార్

## కరెంటు కోసం రోడ్డెక్కిన రైతన్నలు - రాంపూర్ వద్ద ధర్నా

**అక్షర కలం, నంగునూరు, సెప్టెంబర్ 11:**

కరెంటు కోతలతో విసిగిపోయిన అక్కినపల్లి గ్రామ రైతులు చివరకు రోడ్డెక్కారు. నంగునూరు మండలం రాంపూర్ గ్రామ శివారులోని రాఘవాపూర్ స్టేజీ (సిద్దిపేట - హుస్నాబాద్





ప్రధాన రహదారి) వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. 24 గంటల కరెంటు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా 6 గంటలు కూడా ఇవ్వడం లేదని, దీంతో పొట్ట దశకు వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికినిరసనగార హదారినిదిగ్బంధించారు. రైతుల ధర్నాకు మద్దతుగా రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హుస్నాబాద్, నియోజకవర్గాల్లో 12 గంటలు కరెంటు ఇస్తూ సిద్దిపేటలో కోతలు విధించడం దారుణమని, సిద్దిపేటపైవివక్షచూపుతున్నారనిఆరోపించారు. ఈ కార్యక్రమంలో బద్దిపడగకిష్టారెడ్డి, తి ప్పునినాగేందర్, వెంకటేశం, వెంకటేష్ గౌడ్, నాగరపూకృష్ణ, గుడికందులసత్తయ్య, ఎ ఒటేరాజు, దోనెనర్సయ్య, అనిల్, కిష్టయ్య, సంపత్, రఘుపతి, యాదగిరి, చంద్రమౌళి పాల్గొన్నారు.

# 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని రైతులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి - ఇచ్చేది 6 గంటలు మాత్రమే

**అక్షర కలం, సిద్దిపేట, సెప్టెంబర్ 11:**

రాఘవాపూర్ స్టేజీ పైన రైతులకు ప్రభుత్వం సరిపడా కరెంటు అందించడం లేదని రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పి 07:00గంటలు కూడా



ఇవ్వకపోవడంతో పొట్ట దశకు వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గంటల పాటు సిద్దిపేట - ముస్తాబాద్ ప్రధాన రహదారిని రైతులు దిగ్బంధించారు. దీంతో రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, పక్క నియోజకవర్గాలైన హుస్నాబాద్, మెదక్ నియోజకవర్గాల్లో 12 గంటల కరెంటు ఇస్తూ, సిద్దిపేట పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. సిద్దిపేటలో 7 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదని డి ఈ ని నిలదీశారు. రైతుల ధర్నాకు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ నేతలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఎల్లంపల్లి గ్రామ సర్పంచ్ పూల బాలకృష్ణారెడ్డి, పెద్దలింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బట్టు భాస్కర్ రెడ్డి, సీతారాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నాకర్ గౌడ్, రూరల్ మండల మాజీ పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఇరుకోడ్ గ్రామ సర్పంచ్ గణపురం కృష్ణ, రాంపూర్ గ్రామ సర్పంచ్ కోదూరు రాజు, బుస్సాపూర్ గ్రామ సర్పంచ్ ఐలరెడ్డి, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ దేవేందర్ గౌడ్, చింతమడక గ్రామ సర్పంచ్ మోత్కు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలకు నిరసనగా నంగునూరు మండల సర్వసభ్య సమావేశం బహిష్కరణ.

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్ 11:**

నంగునూరు మండలంలో గత కొన్ని రోజులుగా అప్రకటిత కరెంటు కోతలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు 6 నుండి 8 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వ్యవసాయ పంటలుఎండిపోయే పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ, ఈ రోజు జరిగిన నంగునూరు మండల సర్వసభ్య సమావేశాన్ని మండలంలోని సర్పంచులందరంబహిష్కరించడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల్లో కరెంటు కోతలను ఆపి, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.



లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీ భవన పనులు త్వరగా పూర్తి చేయాలి ; - జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక:

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,11)**

నారాయణపేట: నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నిర్మాణంలో ఉన్న ఐడీఓసీ భవనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్, మంత్రి ఛాంబర్‌లను పరిశీలించారు. భవనంలోని మరుగుదొడ్లు, నీటి సదుపాయం, ఆర్వో ప్లాంట్, వైరింగ్ తదితర పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. మీటింగ్ హాల్లో స్క్రీన్ ఏర్పాటు చేయాలని, భవనం వెలుపల ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో గ్రీనరీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఆర్అండ్‌బీ ఈఈ వెంకటరమణ, డీఈ రాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

# ఎస్జీటీ ల ఐక్యత సమావేశం




**రాయికల్ సెప్టెంబర్ 11(అక్షర కలం):**

రాయికల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ టీచర్ల ఐక్యత సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎస్జీటీల ఆత్మగౌరవం, ఐక్యత అనే అంశాలే ప్రధానంగా ఈ సమావేశం కొనసాగింది. నేటి ప్రస్తుత తరుణంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యల సాధనే లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలానికి చెందిన సుమారు 30 మంది ఎస్జిటి ఉపాధ్యాయులు హాజరై భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో దొంగ జితేందర్, పల్లి రాజేందర్, పుర్రె శ్రీనివాస్, వేల్పుల గంగరాజం, తెడ్డు నరేష్, గుర్రం సత్య నారాయణ, గొల్లపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణం కొరకు కమీషనర్ కు వినతి



**రాయికల్ సెప్టెంబర్ 11(అక్షర కలం):**

రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో గల కుమ్మరీ శాలి వాహన సేవా సంఘం సభ్యులు మురికి కాలువ నిర్మాణం కొరకు శుక్రవారం పురపాలక సంఘం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. సంఘం భవనం ముందర మురికి కాలువ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని నివాసాల నుంచి వచ్చే మురుగు నీరు వెళ్లేందుకు సరైన కాలువ లేకపోవడంతో అక్కడే నీరు నిల్వ ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమలు, పందులు అధికంగా చేరి ప్రజలు విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, ఒకటవ వార్డులో త్వరగా మురికి కాలువను మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రసాద్, కొత్తపల్లి వినోద్, హనుమాండ్లు, గంగరాజం, శివరాజం, రాజేశం, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గణపతులను తయారు చేసి ఉచితంగా పంపిణీ

**హుజురాబాద్,సెప్టెంబర్11 ( అక్షర కలం ):**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది టీములకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని మట్టి విగ్రహాలను తయారు చేశారు. ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సదస్సులో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కే. మల్లారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణహిత పద్ధతుల్లో నిమజ్జనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ




పరిరక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం వాలంటీర్లు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను స్థానిక ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వకుళాభరణం స్వరూప రాణి, అధ్యాపకులు రేణుక, లింగారెడ్డి, ఓదెలు, పల్లవి, మహిపాల్ రెడ్డి, ఝాన్సీ రాణి, సుమలత, రమ, శ్రీధర్, రమేష్, శివ, రాజ్‌కుమార్ తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# అడవుల సంరక్షణలో అటవీ అధికారుల పాత్ర కీలకమైనది.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11:**

అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గాంధారి వనం ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి హాజరై, అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం అటవీ ప్రాంతంపై పడుతుందని, ఈ క్రమంలో అడవులు, పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారులు విశిష్ట కృషి చేస్తారని తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడుతూనే అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అడవులను రక్షించడం ద్వారా భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అటవీ అధికారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైతం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జిల్లా కలెక్టర్ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జే రవీందర్ కు కార్మిక వర్గం ఘన నివాళులు



**మందమర్రి, సెప్టెంబర్ 11 అక్షర కలం:**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కీలకంగా పనిచేసిన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) కేంద్ర కమిటీ నాయకుడు జంగిలి రవీందర్ అకాల మరణం చెందగా, శుక్రవారం ఏరియాలోని పలు గనులు విభాగాలతో పాటు సింగరేణి వ్యాప్తంగా పలు ఏరియా గనులకు చెందిన అన్ని యూనియన్ నాయకులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం రవీందర్ విధులు నిర్వహించిన ఏరియాలోని కేకే 5 గని తోపాటు ఏరియా, సింగరేణి వ్యాప్తంగా గల పలు గనులు, విభాగాల వద్ద నిర్వహించిన సంతాప కార్యక్రమంలో అన్ని యూనియన్ల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు జే రవీందర్ (జేఆర్) చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో, బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం, కార్మికుల, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. జే రవీందర్ మృతి బిఆర్ఎస్ పార్టీకి, టీబిజీకేఎస్ యూనియన్ కు, తెలంగాణ ఉద్యమ కుటుంబానికి, కార్మిక వర్గానికి, ప్రజలకు తీరని లోటు అని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని తెలిపారు. జేఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబిజీకేఎస్ తోపాటు అన్ని యూనియన్ల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**నిబంధనలకు లోబడి ఉత్సవాలు నిర్వహించాలి**

**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11:**



వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో మండపాలు ఏర్పాటు చేసి, వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, ఉత్సవాలు నిర్వహించాలనుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం ఫ్ట్రజూం://జూశీశ్రీఱవీవజూశీశ్మీశ్రీ.ంజూశీశ్రీఱవీవ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ను సందర్శించి, దరఖాస్తుదారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, ఆ ప్రదేశం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహాన్ని ప్రతిష్ఠించే తేదీ, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, నిమజ్జనం చేసే ప్రదేశానికి చేరుకునే వాహనం వివరాలను నమోదు చేయాలని తెలిపారు.
అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నెంబర్లు, చిరునామా తదితర వివరాలను సైతం పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా వెబ్ సైట్ లో తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురైతే సమీపంలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కమిషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు. మండపాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

## బిజెపి ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్ గా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**మందమర్రి, సెప్టెంబర్ 11 అక్షర కలం:**



భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్ గా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సూచన మేరకు, బిజెపి ఎండోమెంట్ సెల్ రాష్ట్ర స్టేట్ జాయింట్ కన్వీనర్ కొండమీది మల్లేశం సమన్వయంతో, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నవజ్జుల సూర్య ప్రకాష్ శుక్రవారం ప్రవీణ్ కుమార్ ను ఎండోమెంట్స్ జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ, నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఎండోమెంట్ సెల్ కార్యక్రమాలను జిల్లాలో బలోపేతం చేస్తూ, దేవాలయాలు, ధార్మిక సంస్థలు, ధార్మిక కార్యక్రమాల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లాలోని మండల, అసెంబ్లీ నియోజకవర్గ, గ్రామస్థాయి కమిటీలను సమన్వయం చేసుకుంటూ, ఎండోమెంట్ సెల్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. నూతనంగా నియమితులైన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ కు పలువురు బీజేపీ నాయకులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధికారికంగా తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించాలి

**బిజెపి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతిపత్రం**

**మందమర్రి, సెప్టెంబర్ 11 అక్షర కలం:**



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పట్టణ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 13 నెలల 3 రోజుల వరకు తెలంగాణ ప్రజలు, ఆడబిడ్డలు నిజాం పాలనలో, రజాకార్ల చేతిలో అమానుషమైన, అవమానకరమైన బానిస బతుకులు బతికారని, అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశానుసారం ఆర్మీ దాడికి తట్టుకోలేక నిజాంలు, రజాకార్లు, దేశ్ ముఖ్ లు తోకముడిచి తెలంగాణ వదిలి వెళ్లిపోయారని గుర్తుచేశారు. ఆ నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన గొప్ప రోజైన సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, పట్టణ ఇంచార్జ్ అక్కల రమేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, సంజీవరావు, దుర్గారాజు, రొడ్డ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శనిగారపు శ్రీనివాస్, యువమోర్చా అధ్యక్షుడు జక్కుల మహేష్, ఓదెలు, భూపతి, శ్యామ్, శేఖర్, సత్యంబాబు, ప్రవీణ్, తిరుపతి, సత్యనారాయణ, వంజర్ వెంకటేష్, మిట్టపల్లి ప్రవీణ్, దుర్గ మల్లేష్ లు పాల్గొన్నారు.

## భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11:**



జిల్లాలో భూ రికార్డుల నవీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జిపిఓ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్‌లతో నెన్నెల మండలంలోని చిన్న వెంకటాపూర్, పుప్పాలవానిపేట గ్రామాలలో భూ రికార్డుల నవీకరణకు సంబంధించి చేపడుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయడం, కొరిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. భూ రికార్డుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, భూ రికార్డుల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కృషితోనే విద్యారంగంలో జిల్లా ముందంజ.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11:

ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరై, డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులలో నమ్మకం పెంపొందించేందుకు ఉపాధ్యాయుల అంకితభావం ప్రధాన కారణమని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తిలో కీలకమైన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ, అదే లక్షణాలను విద్యార్థులలో పెంపొందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతికత ఆధారంగా ప్రతి



ఒక్కరికీ నేర్చుకునే అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను, సాంకేతికతను నేర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందు వరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, ఎన్ఎంఎంఎస్ ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎస్సి ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండ బిఎస్పీ జెండా

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11:



అన్ని వర్గాలకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) జెండా ఉంటుందని పార్టీ వరంగల్ జోన్ 2 ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆస్పిరెంట్ అకాడమీలో శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షత నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ జోన్-2 ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ, పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, పెరియార్, అంబేద్కర్, కాన్సిరాం తదితర మహనీయుల స్ఫూర్తి, ఆశయ సాధనే బిఎస్పీ లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో బూత్ కమిటీలు, సెక్టార్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు నిరంతరం సిద్ధంగా ఉండాలని, ప్రజా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ నూతన ఇంచార్జ్ గా దుర్గం గంగారాం ను నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఈసి సభ్యురాలు శెట్టి ప్రవళిక, మంచిర్యాల నియోజకవర్గ ఇంచార్జ్ పెట్టం చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, ప్రధాన నాయకులు సెట్టి శంకరయ్య, జాగిరి రాజేష్ లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955